



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 3 సంచిక: 350, పేజిలు - 08

శనివారం, ఏప్రిల్ 6, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## పార్టీ పేరు మార్పు.?

### - బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి సమస్యల్లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక్కటి కూడా రిలీఫ్ ఇచ్చే ఘటన జరగలేదు. నేతలంతా వెళ్లిపోతున్నారు. పార్టీ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందన్న ఆందోళన కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో కేసీఆర్ రంగంలోకి దిగారు. జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ ఆఫీస్ తెలంగాణ భవన్ లో భారీగా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోగా ఎంపీ ఎన్నికల్లోనైనా మెరుగైన స్థానాలు దక్కించుకుని పార్టీకి పునర్ వైభవం తీసుకువద్దామని భావించగా పార్టీ నుంచి నేతలు వలసలు గులాబీ పార్టీని మరింత కుంగదీస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఒకటి, రెండు స్థానాలైనా గెలిచి చూపించాలన్న సవాళ్లు ఇతర పార్టీల నుంచి వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బలంగా ప్రభావం చూపిస్తేనే తర్వాత పార్టీని నిలుపుకోగలరు. అందుకే సీట్ల సంఖ్యను పెంచేందుకు గులాబీ బాస్ కేసీఆర్ వాస్తు మార్పులు చేస్తున్నారు. బంజారాహిల్స్ లో ఉన్న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో రాకపోకల ద్వారాన్ని మార్చే పనులను పార్టీ నేతలు చకచక చేస్తున్నారు. ఇప్పటి వరకు వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నారు. అలా రాకపోకలు సాగించడం మంచిది కాదని పండితులు సూచించినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఇకపై ఈశాన్యం వైపు నుంచి రాకపోకలు సాగించాలని నిర్ణయించారని. ఈ మేరకు ఇటువైపు వాహనాలు వచ్చి వెళ్లేలా కొత్తగా ర్యాంపును సిద్ధం చేస్తున్నారు. అలాగే వీధి పోటును దృష్టిలో ఉంచుకుని లక్ష్మినరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని సైతం గేటుకు ఏర్పాటు చేశారు.

#### పార్టీ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్

వాస్తు అనేది నమ్మకమని కానీ పార్టీ పేరును మార్చడం అనేది చాలా ముఖ్యమన్న డిమాండ్ కూడా అంతకంతకూ పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం బీఆర్ఎస్ ను మళ్లీ టీఆర్ఎస్ గా పేరు మార్చాలని గులాబీ శ్రేణుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ పార్టీ అయిన టీఆర్ఎస్‌లో తెలంగాణను తొలగించి భారత రాష్ట్ర సమితిగా మార్చడంతో తెలంగాణ ప్రజలతో ఎమోషనల్ కనెక్షన్ మిస్ అయినట్లుగా క్యాడర్ భావిస్తోంది. దీంతో ఓటర్లు బీఆర్ఎస్ ను తిరస్కరించారని కొందరు తెలంగాణవాదులు విశ్లేషిస్తున్నారు. ఆ పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించడం వల్ల ఆ పార్టీ అస్థిత్వానికి ప్రమాదంగా మారిందని బీఆర్ఎస్ నేతల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.

#### జాతీయ రాజకీయాల కోసం టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మార్పు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనే లక్ష్యంగా 2001 వ సంవత్సరంలో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని 22 సంవత్సరాల తర్వాత 2022 భారత రాష్ట్ర సమితిగా మార్చింది. జాతీయపార్టీగా దేశంలో అగ్గిపెడతానని కేసీఆర్ నమ్మకంతో 6లో

## ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన కాంగ్రెస్

### - పాంచ్ న్యాయ్ పేరుతో హామీలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని శుక్రవారం విడుదల చేసింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీల పేరుతో విడుదల చేసిన మేనిఫేస్టోలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గ్యారెంటీలు అధికారాన్ని తీసుకురావడంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ వాటినే కొనసాగించింది. 6లో

## కష్టం ఎక్కడుంటే అక్కడ గద్దలా వాలిపోతా

- <u>నాలుగు నెలలు ఓపిక పట్టాం, ఇక కేసీఆర్ ఆగడు, మీ వెంట పడతా</u>
- <u>హామీలు నెరవేర్చే వరకు తాము కాంగ్రెస్ వెంట పడతామని హెచ్చరిక</u>
- <u>ప్రజలు తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, వంద శాతం దానికి న్యాయం చేస్తామని వ్యాఖ్య</u>
- <u>చేనేత కార్మికుల పట్ల కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారని, వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్</u>



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రైతుబంధు ఇవ్వకుంటే పులుల్లాగా మీ గొంతు కరుస్తాం నాలుగు నెలలు ఓపిక పట్టాం, కానీ ఇక కేసీఆర్ ఆగడు, గద్దల్లా మీ వెంటపడతామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో శుక్రవారం పర్యటించిన కేసీఆర్, సాయంత్రం సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు నెరవేర్చే వరకు తాము కాంగ్రెస్ వెంట పడతామని హెచ్చరించారు. ప్రజలు తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, వంద శాతం దానికి న్యాయం చేస్తామన్నారు. చేనేత కార్మికుల పట్ల కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారని, వారికి క్షమాపణలు చెప్పాలన్నారు. చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వాలని అవసరమైతే కోర్టుకు వెళతామని హెచ్చరించారు. కరీంనగర్‌లో తాము జలధారలు సృష్టిస్తే కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో ఈ జలధారలు ఎడారులుగా మారిపోయాయని ఆరోపించారు. దద్దమ్మలు రాజ్యమేలుతున్నారు కాబట్టి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన 6లో

## ఇక సీబీఐ వంతు

- కవితను జైల్లోనే విచారించేందుకు సీబీఐకి అనుమతి
- ప్రశ్నించేందుకు ఒకరోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు
- ప్రశ్నించే సమయంలో మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు
- విచారణలో అన్ని నిబంధనలు పాటించాలని సూచన 6లో



## వైనాట్ 200

### జగన్ వెనుక ధీమా ఇదేనా.?





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర మొదలుపెట్టి ప్రజాక్షేత్రంలోకి జోరుగా వెళ్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన ప్రసంగాల్లో కొత్తగా వినిపిస్తున్న నినాదం ఇప్పుడు ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

#### కొత్త రాగం అందుకున్న జగన్

వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు, షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఎక్కడ బహిరంగ సభ పెట్టినా, నేతలతో మాట్లాడినా మన లక్ష్యం మొత్తం 175 నియోజకవర్గాలు అంటూ చెప్పుకొచ్చారు. వై నాట్ 175 అనే మాటను పదేపదే ప్రస్తావించారు. అయితే తాజాగా ఆయన కొత్త 6లో

## తెలంగాణలో మరో కొత్త జిల్లా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్న సంగతి తెలిసిందే. 10 జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం మొదట 31 జిల్లాలుగా పునర్విభజన చేసింది. ఆ తర్వాత ములుగు, నారయణపేట జిల్లాలను కూడా ప్రకటించటంతో మొత్తం జిల్లాల సంఖ్య 33కు చేరింది. అయితే ఇప్పుడు మరో జిల్లా ఏర్పాటు అంశం తెరపైకి వచ్చింది. అది ఎక్కడో కాదు ట్విన్ సిటీస్‌లో ఒకటైన సికింద్రాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు వస్తుండగా ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించినట్టుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ 6లో

## బాబాయిని చంపిన వాళ్లనే శిక్షించలేని నువ్వేం నాయకుడివి.?

### - జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న




**కడప (ప్రశ్న న్యూస్)** వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారికే జగన్ మళ్లీ టిక్కెట్ ఇచ్చారని హత్యా రాజకీయాలు పోవాలంటే జగనన్నను ఓడించాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. కడప జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని షర్మిల ప్రారంభించారు. కడప లోక్ సభ ఎన్నికల్లో ఓ వైపు రాజశేఖరరెడ్డి బిడ్డ మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాశ్ రెడ్డి ఉన్నారని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. హంతకులు చట్ట సభలకు వెళ్లకూడదనే తాను కడప ఎంపీగా 6లో

## ఈ బచ్చాకి నేనేంటో చూపిస్తా

### - నరసాపురంలో చంద్రబాబు మాస్ వార్నింగ్

- <u>నరసాపురంలో ప్రజాగళం సభ</u>
- <u>వాడివేడిగా చంద్రబాబు ప్రసంగం</u>
- <u>శవ రాజకీయాలు చేసే నీచుడు జగన్ రెడ్డి అంటూ ఫైర్</u>
- <u>చరిత్రలో ఆయన స్థానం ఏంటో చూపిస్తానని వార్నింగ్</u>



**ప. గోదావరి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ఏపీ బాగుపడాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని, రాష్ట్రాన్ని బాగు చేసే శక్తి ఈ జలగ జగన్ మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు. ఈ 40 ఏళ్ల కెరీర్ లో నాలాంటి వాడి జోలికి ఎవడూ రాలేదు ఈ బచ్చా నా జోలికి వచ్చాడు, చూపిస్తా వదిలిపెట్టేది లేదు చరిత్రలో ఆయన స్థానం ఏంటో చూపిస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు.

#### ఇతడ్ని చూస్తే సినిమా నటుడు నాగభూషణం గుర్తొస్తాడు

ఏపీలో రూ.13 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు మన నెత్తిన అప్పుల కుంపటి ఉంది. నిన్ననే రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిపోయింది ఇవాళ ఐదో తారీఖు ఉద్యోగులకు జీతాలు వచ్చాయా? రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు వచ్చాయా? నిన్న కూడా వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వలేక డ్రామాలు ఆడి, శవ రాజకీయాలు చేసిన నీచుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. శవ రాజకీయం అనేది ఈ పార్టీ డీఎన్ఏలోనే ఉంది. తండ్రి చనిపోతే, తండ్రి లేని బిడ్డను అంటూ సానుభూతి పొందాడు. బాబాయ్ ని ఈయనే చంపేసి, మా తండ్రి పోయాడు, బాబాయ్ లేడు నాకే ఓటేయండి అని అడిగే పరిస్థితికి వచ్చాడు. ఈయనను చూస్తే నాకు పాత సినిమాల్లో విలన్ నాగభూషణం గుర్తుకు వస్తాడు. వీళ్లే చంపి, వీళ్లే దండేసి, 6లో

## డైరెక్టుగా నోట్లు ముద్రించి ఇస్తారేమో

### - కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి సెటైర్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో లోక్ సభ ఎన్నికల సమరం మొదలైంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల నోటిఫికేషన్ మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలన్ని ప్రచారాలు మొదలుపెట్టాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రంలో అధికారమే లక్ష్యంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. మేనిఫెస్టోను ఏఐసీసీ చీఫ్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ విడుదల చేశారు. న్యాయ్ పత్ర -2024 పేరుతో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. అందులో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారంటీలను పొందుపరిచారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోపై వ్యంగ్యాస్త్రాలు 6లో

## ఉప్పల్ మ్యాచ్‌లో సీఎం సందడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్ - చెన్నై మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్న సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో స్టేడియానికి చేరుకున్నారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు వెంకటేశ్ తో కలిసి ఆయన మ్యాచ్ ఎంజాయ్ చేశారు. ఉప్పల్ స్టేడియం మొత్తం క్రికెట్ అభిమానులతో నిండిపోయింది. సీఎం రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం, సీఎం అంటూ నినాదాలు చేశారు. అలాగే, టాలీవుడ్ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కూడా మ్యాచ్ వీక్షించారు. అభిమానుల కేరింతలతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది.

# సీఫెల్ కాలనీలో ఇఫ్తార్ విందు



**మల్కాజ్గిరి (ప్రశ్న న్యూస్)** సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పలువురి కి ఇఫ్తార్ కానుకలు పంపిణీ చేసారు. గత మూడు సంవత్సరాలుగా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని మతాలకు సంబంధించిన పండుగలను జరుపుకుంటున్నారు. ఆ ఒరవడిలో భాగంగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ కానుకలని పంపిణీ చేస్తున్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆఖరి శుక్రవారం, జమాతుల్-విదా నాడు జీ.హెచ్.ఎం.సీ, జలమండలి, కార్మికులు, అధికారులు, స్థానిక మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు కాలనీలో గల ఏడు ముస్లిం కుటుంబాలకు సీపెల్ కాలనీవాసుడైన విశ్రాంత సుబేదార్ మేజర్ సయ్యద్ ఖాధర్ చేతుల మీదుగా పళ్ళు, మిఠాయిలు, ఫలరసాలతో కూడిన కానుకలని 100 మందికి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ కాలనీ వాసులందరూ సర్వమత సౌభ్రాతృత్వంతో కలిసిమెలిసి ఉంటూ అన్ని రకాల పండుగలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను జరుపుతున్న కాలనీ కార్యవర్గ సభ్యులని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక సభ్యులు రమేష్, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో గల శ్రీ విజయగణపతి , రాజరాజేశ్వరి, శివాలయ సమేత శ్రీ సీతారామంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురువు శంకరాచార్య, శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి కరములచే జరిగిన శ్రీ ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బలరాం యాదవ్, తిరుపతి యాదవ్ , దేవాలయం ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి,రమేష్ యాదవ్, మల్లికార్జున రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, అవదీశ్, నారాయణ, ఓబుల్ రెడ్డి,వేణు, దయాకర్,నాగరాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దవాత్-ఏ-ఇఫ్తార్ లో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** దావత్ ఏ ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతిగా నిలుస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ లో సాజిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దెట్కవ ప్రార్ధనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు.అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, ప్రవీణ్ ,అక్బర్ ఖాన్,మంత్రి ప్రగడ సత్యనారాయణ,అంజద్ పాషా,భగత్, మహమ్మద్ మోహినుద్దీన్,జిలాని, సుభాని, నయీమ్,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

## - పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** భారత మాజీ ఉప బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ , బిఆర్ అంబేద్కర్ లా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్త,స్వాతంత్ర్య సమరయోధుడిగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. వారు చూపిన మార్గంలో నడవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సీ లక్ష్మి కి,కె కె రాజుకి మద్దతుగా

## ఎన్నికల ప్రచార ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి





**విశాఖపట్టణం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం 49వార్డులో మహిళా విభాగం,సిటీ జనరల్ సెక్రటరీ లక్ష్మి ఆధ్వర్యంలో వైసిపి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి గా కె కె రాజు గారు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49 వార్డు పరిధిలో శ్రీశ్రీశ్రీ వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 49వార్డు పరిధిలో ఎన్ జీ జీ ఓ ఎస్ కాలనీ లో ఇంటింటా ప్రచారం చేసారు.ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు.రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.వాకర్స్ తామంతా మీకు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వికె పిసిపిఐఆర్ యుడిఏ చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ,పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పీలా ఉమా రాణి ,జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడ్దాల కృపా జ్యోతి ,49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్ రావు,50 వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ,48 వ వార్డు కార్పొరేటర్ కామేశ్వరి,రాష్ట్ర,పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్%ఌ%డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు %ఌ% సభ్యులు, బూత్కన్వీనర్లు%ఌ%సభ్యులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం లో వైభవంగా

# ఉగాది మహోత్సవముల ఏర్పాట్లు

**ఉగాది మహోత్సవాలు (06) నుంచి ప్రారంభంకానున్నాయి. అయిదురోజులపాటు నిర్వహించే ఉత్సవాల ఈ నెల 10వ తేదీతో ముగియనున్నాయి. కర్ణాటక మరియు మహారాష్ట్రల నుంచి ఇప్పటికే అధికసంఖ్యలో భక్తులు క్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతోంది. భక్తుల సౌకర్యార్థమై వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి.**





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** ముఖ్యంగా భక్తులు సేద తీరేందుకు పలుచోట్ల చలువపందిర్లు వేయబడ్డాయి. అదేవిధంగా గత సంవత్సరం కంటే కూడా అధిక విస్తీర్ణములో పలుచోట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆరుబయలు ప్రదేశాలలో పలుచోట్ల తాత్కాలిక విద్యుద్దీకరణ సౌకర్యం కల్పించబడింది.దర్శనం ఏర్పాట్లు:ఇప్పటికే భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాత:కాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి.అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి అర్ధరాత్రి గం. 2.00ల వరకు కూడా దర్శనాలు కొనసాగుతాయి.మొత్తం మూడు క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనాలు కల్పించబడుతున్నాయి.ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం (రూ.200/-), అతిశీఘ్రదర్శనం ( రూ.500/-) క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయబడ్డాయి. అదేవిధంగా శ్రీవృద్ధమల్లికార్జున స్వామివార్లకు అభిషేకం, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణం ఆర్జితసేవాకర్తలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది.

భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఉత్సవాలలో స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయడం జరిగింది. భక్తులందరికీ కూడా స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం యూనిట్ అధికారులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం:** ఉగాది ఉత్సవాలలో క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు మరియు మంచినీరు, మజ్జిగ అందజేయబడుతున్నాయి.లడ్డు ప్రసాదాలు:ఉగాది ఉత్సవాలలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించ బడుతున్నాయి.నీటిసరఫరా:భక్తుల రద్దీకనుగుణంగా నీటిసరఫరా చేయడం జరుగుతోంది. రోజుకు 1 కోటి 35 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. క్షేత్రపరిధిలో పలుచోట్ల గల సుమారు 450 పైగా మంచినీటి కుళాయిలను భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగింది. క్షేత్రపరిధిలో 40కి పైగా సింటెక్సు ట్యాంకులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. వేసవి తీవ్రత కారణంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కంటే కూడా ఉగాది మహోత్సవాలలో 15 అదనపు సింటెక్సు ట్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే క్షేత్రపరిధిలో శాశ్వతంగా గల 11 ఆర్.సి.సి. వాటర్ ట్యాంకులను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. క్షేత్రపరిధిలో 34 ఆర్.ఓ ప్లాంట్లను కూడా భక్తులకు అందుబాటులో ఉంచబడ్డాయి.అదేవిధంగా సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం, కైలాసద్వారం, పెద్దచెరువు మరియు క్షేత్రములో భక్తులు బస చేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయడం జరుగుతోంది. చలువపందిర్లు:భక్తులు సేదతీరేందుకు వీలుగా టోలేట్ వద్ద గల బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్ద గల బాలగణేశవనం, పాతాళగంగమార్గములోని శివదీక్షా శిబిరాలు, ఆలయ పుష్కరిణి వద్దగల శ్రీపర్వతవనం, ఆలయ దక్షిణమాడవీధిలో గల రుద్రాక్షవనం, శివాజీగోపురానికి ఎదురుగా గల శివాజీవనం మొదలైన చోట్ల ఈ చలువపందిర్లు వేయబడ్డాయి. అలాగే మాడవీధిలో కూడా చలువపందిర్లు వేయడం జరిగింది. అదేవిధంగా కాలిబాట మార్గములోని వెంకటాపురం, నాగలూటి, దామర్లగుంట, పెద్దచెరువు, కైలాసద్వారం, మొదలైనచోట్ల కూడా చలువపందిర్లు ఏర్పాటు చేయబడ్డాయి. **పార్కింగు ప్రదేశాలు:** భక్తులు వాహనాలను నిలుపుకునేందుకు వీలుగా జిల్లా పరిషత్ పాఠశాల సమీప ప్రాంతం, ఆగమ పాఠశాల ఎదురుగాగల ప్రదేశం, విభూతిమఠ సమీప ప్రాంతం మొదలైన 10 చోట్ల పార్కింగు ప్రదేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా ఆర్ టిసి బస్సులు నిలుపుకునేందుకు యజ్ఞవాటికవద్ద ఆయాఏర్పాట్లు చేయబడ్డాయి.

# కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం,

## శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి

**సింహాచలం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం సింహగిరి శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ,





నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# సగరులను బీసీ 'ఏ' లోకి మార్చాలని

## మంత్రి శ్రీదర్ బాబుకు సగర సంఘం వినతి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది.శుక్రవారం తుక్కుగూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర,గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర తదితరులు ఉన్నారు.

# పసుపు రాసి..

## ఇలా చేశారంటే ముఖం నల్లబడుతుంది! జాగ్రత్త









వేసవిలో పసుపుని ముఖానికి గానీ, ఒంటికి గానీ పట్టించాలనుకుంటే నేరుగా కాకుండా పెరుగు, శనగపిండిలలో పసుపు కలిపి పట్టించాలి. ఇలాచేస్తే చర్మానికి చల్లదనం అందుతుంది. పసుపు రాసుకుంటే ముఖం రంగు వస్తుందని చాలామంది పసుపు రాసుకుంటూ ఉంటారు. అయితే పసుపు రాసిన తరువాత కడిగేటప్పుడు సాధారణ నీటితో మాత్రమే కడగాలి. సబ్బు, ఫేస్‌వాష్‌లతో కడగకూడదు. వీటితో కడిగితే ముఖం ఉన్నరంగుకంటే మరింత నల్లగా మారుతుంది. పసుపుని చర్మానికి రాసి ఎక్కువ సమయం ఉంచుకోకూడదు. ఆరిన వెంటనే నీటితో కడిగేయాలి. ఇలా చేయకపోతే మచ్చలు, చారలు ఏర్పడతాయి. ఇక చర్మంపై ఉండే అవాంచిత రోమాలను పసుపు తొలగించడంలో ఎంతో సహాయ పడుతుంది. శెనగపిండిని కొద్దిగా పసుపు, పెరుగుతో కలిపి ముఖానికి రాసుకుంటే మంచి ఫలితాన్ని ఇస్తుంది. సహజ నివారణలు వాడటం వలన దుష్ప్రభావాలు తక్కువ.

## దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్.. పోషకాలెన్నో!

# రోజుకో గ్లాస్ తాగితే



స్ట్రాబెరీలో విటమిన్ సి, కె, పీచుపదార్థం, ఫోలిక్ యాసిడ్, మ్యాంగనీస్, పొటా షియం పుష్కలంగా ఉంటాయి. ఇక, దానిమ్మగింజల్లో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, ఇ, కె, ఫోలేట్, పొటాషియం ఉంటాయి. కాబట్టి దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్‌తో పై పోషకాలన్నీ శరీరానికి అంది.. జీర్ణక్రియ సక్రమంగా జరగడంతోపాటు, అధిక రక్తపీడనం నియంత్రణలో ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ఖనిజ పోషకాలు శరీరంలోని మలినాలను తొలగించి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

**దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్ తయారీకి కావలసినవి:** దానిమ్మ గింజలు రెండు కప్పులు, స్ట్రాబెరీలు ఆరు, రాక్‌సాల్ట్ టీస్పూను, జీలకర్రపొడి అరటీస్పూను, నీళ్లు పావు కప్పు, ఐస్ క్యూబ్స్ పది.

**దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్ తయారీ:** స్ట్రాబెరీలను శుభ్రంగా కడిగి ముక్కలుగా తరగాలి. బ్లెండర్‌లో దానిమ్మ గింజలు, స్ట్రాబెరీ ముక్కలు, రాక్ సాల్ట్‌ను వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ అయిన మిశ్రమాన్ని వడగట్టి జ్యూస్‌ను విడిగా తీసుకోవాలి. ఇప్పుడు జ్యూస్‌లో జీలకర్రపొడి, ఐస్‌క్యూబ్స్ వేసి బాగా కలిపి సర్వ్ చేసుకోవాలి. జ్యూస్ మరింత రుచిగా ఉండాలంటే తేనెను కలుపుకోవచ్చు. తాజాగా ఉన్న స్ట్రాబెరీ, దానిమ్మ గింజలతో చేసే ఈడ్రింక్ మంచి రిఫ్రెషింగ్ జ్యూస్‌గా పనిచేస్తుంది. దీనిలో పంచదార వేయకపోవడం, వీగన్, గులెటిన్ ఫ్రీ కూడా కాబట్టి ఉపవాసంలో ఉన్నవారు కూడా ఈ జ్యూస్‌ను నిరభ్యంతరంగా తాగవచ్చు.

## ఘుమఘుమలాడే

# చేపల ఇగురు చేసుకోండిలా!

నోరూరించే చేపల ఇగురు ఇలా సులువుగా తయారు చేసుకోండి.



**చేపల ఇగురు తయారీకి కావలసినవి:** పచ్చి చిన్న చేపలు కేజీ, కారం మూడు టీస్పూన్లు, కరివేపాకు రెండు రెమ్మలు, అల్లం రెండు అంగుళాల ముక్క, పుల్లటి పచ్చి మామిడి కాయ ఒకటి, పచ్చికొబ్బరి తురుము కప్పు, పసుపు చిటికెడు, పచ్చిమిర్చి నాలుగు, ఉప్పు రుచికి సరిపడా.

**గార్నిష్ కోసం:** ఆవాలు టీస్పూను, ఉల్లిపాయ ముక్కలు పావు కప్పు, కరివేపాకు రెమ్మ, ఆయిల్ రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం..** మామిడికాయ తొక్కతీసి ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి చేపలను శుభ్రం చేసి నీచు వాసనలేకుండా ఐదారుసార్లు కడిగి పక్కన పెట్టుకోవాలి అల్లంని తొక్కతీసి పేస్టుచేయాలి పచ్చికొబ్బరి తురుములో పసుపువేసి మెత్తగా రుబ్బుకోవాలి బాణలిలో మామిడికాయ ముక్కలు, కరివేపాకు, అల్లం పేస్టు, పచ్చిమిరపకాయలు, కారం, రుచికి సరిపడా ఉప్పు, కప్పు నీళ్లుపోసి ఉడికించాలి మామిడికాయ ముక్కలు ఉడికిన తరువాత శుభ్రం చేసి పెట్టుకున్న చేపలను వేయాలి చేపలు ఉడికిన తరువాత కొబ్బరి పేస్టు వేసి మరో 10 నిమిషాలు ఉడికించి దించేయాలి ఇప్పుడు తాలింపు బాణలిలో ఆయిల్ వేసి వేడెక్కనివ్వాలి, ఆయిల్ వేడెక్కిన తరువాత ఆవాలు, ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి ఉల్లిపాయలు బ్రౌన్ రంగులోకి మారాక తాలింపుని ఉడికిన చేపల కూరలో వేసి కలుపుకుంటే చేపల ఇగురు రెడీ.

# యాపిల్, నేరేడు..

## జ్యూస్ కలిపి తాగితే.. కలిగే లాభాలివే!



యాపిల్ నేరేడు జ్యూస్‌లో పీచుపదార్థంతోపాటు విటమిన్ సి, విటమిన్ ఏ ఇంకా ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, గ్లూకోజ్, ప్రోటీన్ పోషకాలు శరీరానికి పుష్కలంగా అందుతాయి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడి సెల్ డ్యామేజ్‌ను నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణవ్యవస్థ, గుండె పనితీరుని క్రమబద్ధీకరిస్తుంది. నోటి ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు, చర్మం నిగారింపుకు తోడ్పడుతుంది. తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి సైతం వేసవిలో ఈ డ్రింక్ చాలా బాగా ఉపయోగపడుతుంది.

**యాపిల్ నేరేడు జ్యూస్ తయారీకి కావలసినవి:** గింజలు తీసేసిన నేరేడు పండ్లు కప్పు, యాపిల్ ముక్కలు కప్పు, బ్లాక్ సాల్ట్ -పావు టీస్పూను, అల్లం చిన్న ముక్క, చాట్ మసాలా చిటికెడు, నిమ్మరసం టేబుల్ స్పూను, ఐస్ క్యూబ్స్ ఐదు, తేనె రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ:** నేరేడు, యాపిల్ ముక్కలు, అల్లం ముక్కలను బ్లెండర్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ముక్కలు నలిగాక, కప్పు నీళ్లు, నిమ్మరసం వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. ఇప్పుడు ఈ జ్యూస్‌ను వడగట్టకుండా గ్లాసులో పోసి, తేనె, చాట్ మసాలా, ఐస్‌క్యూబ్స్ వేసి సర్వ్ చేసుకోవాలి.

## ఒకప్పుడు పేదల

# ఇంటి అవసరం..

## – ఇప్పుడు ఇంట్లో అలంకారంగా!

మట్టి పాత్రలు ఒకప్పుడు పేదల ఇంటి అవసరంగా ఉండేవి. ఇప్పుడు ధనవంతుల ఇళ్ల అలంకారాలుగా మారాయి. ఇంటి అలంకరణలో మట్టి అందాలు దండిగా చేరి నిండుదనాన్నిస్తున్నాయి. వెనకటి రోజులను మళ్లీ నట్టింట చూసుకోవడానికి పట్టణ జీవి మట్టి రూపాలను ఎంచుకుంటున్నాడు. అందుకేనేమో మట్టి.. రంగులద్దుకొని మరీ ముస్తాబవుతోంది. కుండల దొంతర.. సమృద్ధికి కుండల దొంతరలనూ ఓ గుర్తుగా చూస్తుంది ప్రాచీన భారతీయం. ఇప్పుడు ఆ కుండలు ఇల్లాలి చేతిలో ఓ కళగా మారి ఇల్లంతా రాజ్యమేలు తున్నాయి. మంచి నీటి కూజాల దగ్గర్నుంచి .. లివింగ్ రూముల్లో ఆర్ట్ కాన్వాస్‌గా..



బాల్కనీల్లో మొక్కలను ఆవరిస్తున్న తొట్టెలు చేరి ఇంటి కళనే మార్చేస్తున్నాయి. వంటపాత్రల హంగామా.. వంట కోసం ఇత్తడిని రీప్లేస్ చేసిన అల్యూమినియం జమానా కూడా పోయి మట్టి పాత్రల ఎరా మొదలైంది. వీటి శోభ వంట గట్టు మీద సరే... డైనింగ్ టేబుల్ మీదా విరాజిల్లుతోంది.. గ్లాసులు, బాటిళ్లుగా! జల్లెడలు, జ్యూసర్లు, ప్లేట్లు, ఇడ్లీ పాత్రలు... ఒక్కటని ఏంటి ఇంట్లో అవసరాలకు ఉపయోగపడే పాత్రలన్నీ మట్టి రూపాలై పెద్ద పెద్ద షాపింగ్‌మాల్స్‌లలోనూ దర్శనమిస్తున్నాయి. ఇందులో టెర్రకోటానే ఆధిపత్యం చూపుతున్నా అక్కడక్కడా మన ప్రాంతీయ నల్ల మట్టీ మెరుస్తోంది. మట్టి సవ్వడి.. అల్యూమినియం, స్టీల్‌తో తయారైన హ్యాంగింగ్ బెల్స్ చేసే సవ్వడి మనకు తెలిసిందే. కానీ, గుడిలో గంటల మాదిరిగా రూపుదాల్చుకున్న మట్టి గంటల అమరికా ఇంటి ముందు కొత్త అందానికి తోరణంగా నిలుస్తోంది. బొమ్మల కథ.. మట్టి గణేశుడు మరెన్నో రూపాలకు ప్రేరణ ఇచ్చాడు. రాజా రాణి ఫేస్ మాస్క్‌లు, వెల్‌కమ్ బొమ్మలు గోడపైన హొయలొలికిస్తున్నాయి. ఇండోర్ ప్లాంట్స్ కోసం తొట్టెలుగానూ సరికొత్త మట్టిరూపాలు కొలువుదీరుతున్నాయి. ఈ మట్టి రూపాలకు పెద్ద మొత్తంలో ధర పెట్టాల్సిన అవసరం లేదు. వందల రూపాయల్లోనే దొరుకుతున్నాయి. రోజూవారీ వాడకంలో.. ఇంటి

## రుచికరమైన రొయ్యల ములక్కాడతో

## కూర ఇలా సులువుగా తయారు చేసుకోండి



**కావలసినవి:** పచ్చి రొయ్యలు -పావు కేజీ(శుభ్రంచేసి నాలుగైదు సార్లు కడిగి పెట్టుకోవాలి) ములక్కాయలు - రెండు పచ్చిమామిడికాయ - ఒకటి(తొక్కతీసి ముక్కలు తరగాలి) పచ్చిమిర్చి - నాలుగు, ఉల్లిపాయ - పెద్దది ఒకటి కరివేపాకు - నాలుగు రెమ్మలు, ఉప్పు- రుచికి సరిపడా ఆయిల్ - రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు - అరటీస్పూను ఉల్లికాడలు-నాలుగు (సన్నగా తరగాలి) వెల్లుల్లి రెబ్బలు-మూడు (సన్నగా తరగాలి), ఎండు మిర్చి- మూడు.

**కొబ్బరి పేస్టు:** పచ్చికొబ్బరి తురుము -కప్పున్నర, పసుపు - టీస్పూను, కారం అరటీస్పూను, జీలకర్ర పొడి అరటీస్పూను.

**తయారీ..** ముందుగా కొబ్బరి పేస్టుకోసం తీసుకున్న పదార్థాలను బ్లెండర్‌లో వేసి పేస్టులా రుబ్బుకోని పక్కనపెట్టుకోవాలి ఒక గిన్నెలో ములక్కాయలను ముక్కలు చేసి వేయాలి. దీనిలో పచ్చిమామిడికాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా కరివేపాకు వేసి తగినన్ని నీళ్లు పోసి పదినిమిషాలు పాటు మూతపెట్టి ఉడికించాలి ఈ ముక్కలన్నీ ఉడికిన తరువాత రొయ్యలను వేసి బాగా ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరువాత కొబ్బరి పేస్టు వేసి తిప్పి, ఐదు నిమిషాలు మగ్గనిచ్చి దించేయాలి మరోపాన్‌లో ఆయిల్ వేసి వేడెక్కిన తరువాత, ఆవాలు, ఉల్లికాడల తరుగు, ఎండు మిర్చి, మిగిలిన కరివేపాకు వేసి బాగా వేయించాలి. ఈ తాలింపుని ఉడికించి పెట్టుకున్న రొయ్యల మిశ్రమంలో వేసి తిప్పితే, కూర రెడీ.

## సన్నగా, ఎత్తుగా ఉండి.. వేళ్లు పొడుగ్గా పెరుగుతున్నాయా? జాగ్రత్త గుండెజబ్బులు..

మార్ఫన్ సిండ్రోమ్ అనేది వేర్వేరు అవయవాలకు సంబంధించిఅనేక లక్షణాలను కనబరిచే ఒక వ్యాధి. ఇది పుట్టుకతో వచ్చే జన్యుపరమైన జబ్బు. దీని లక్షణాలు కూడా విలక్షణంగా ఉంటాయి. ఇందులో కండరాలకు, రక్తనాళాలకు వెన్నుదన్ను (సపోర్ట్)గా ఉండే కనెక్టివ్ టిష్యూ దెబ్బతినడం వల్ల వాటికి బలం లోపిస్తుంది. కొందరిలో... మరీ ముఖ్యంగా గర్భిణుల రక్తనాళాలను ప్రభావితం చేసి గుండెను ప్రభావితం చేయవచ్చు. మరికొందరిలో కళ్లు, ఎముకలను కూడా దెబ్బతీయవచ్చు.

**లక్షణాలు** మార్ఫన్ సిండ్రోమ్‌కు గురైన వారు చాలా సన్నగా, ఎత్తుగా ఉంటారు. ఆ సౌష్ఠవంలోనే ఏదో లోపం ఉందనిపించేలా ఎత్తు పెరుగుతారు. కాళ్లూ, చేతులు, వేళ్లూ, కాలివేళ్లూ అన్నీ సాధారణం కంటే పొడుగ్గా ఉంటాయి. వేళ్లు పొడుగ్గా పెరుగుతాయనడానికి ఓ నిదర్శనం ఏమిటంటే... మన బొటనవేలిని అరచేతిలో ఉంచి ముడిచినప్పుడు అది సాధారణంగా అరచేతిలో లోపలే ఉంటుంది. కానీ ఈ జబ్బు ఉన్నవారిలో అరచేయి మూసినప్పుడు బొటనవేలు... పిడికిలి దాటి బయటకు కనిపిస్తుంది. ఎదుర్రొమ్ము ఎముకలు బయటకు పొడుచుకు వచ్చినట్లు కనిపిస్తాయి. మరొకొందరిలో లోపలికి ముడుచుకుపోయినట్లుగా ఉండవచ్చు. పలువరస చక్కగా, తిన్నగా లేకుండా పళ్లన్నీ గుంపులు గుంపులా ఉన్నట్లుగా వస్తాయి. దగ్గరివి మాత్రమే కనిపించడం, దూరం చూపు అంతగా స్పష్టంగా లేకపోవడం ఉంటుంది.

మనందరిలోనూ పాదాలు కొద్దిగా ఒంపు తిరిగి ఆర్చి మాదిరిగా ఉంటాయి. కానీ మార్ఫన్ సిండ్రోమ్ ఉన్నవారి పాదాలు ఫ్లాట్‌గా ఉంటాయి.

గుండెసమస్యలు తలెత్తుతుంటాయి. మరీ ముఖ్యంగా గర్భవతుల్లో ఈ సమస్యలు రావచ్చు.

**గుండె, రక్తనాళాలకు సంబంధించిన సమస్య ఇలా...** గుండెకు సంబంధించిన కీలక ధమని అయోర్టా అనే పెద్ద రక్తనాళం ఉంటుంది. దీని ద్వారానే అన్ని భాగాలకు మంచి రక్తం అందుతుంది. రక్తం అందించే ప్రతి రక్తనాళంలోనూ లోపలివైపున ఇంటిమా అనే పొర, మధ్యపొరగా మీడియా, బయటిపోరగా అడ్వెంటీషియా అనే మూడు పొరలుంటాయి. రక్తప్రసరణ సాఫీగా, సక్రమంగా జరిగిలా చూసేందుకు ఇంటిమా తోడ్పడుతుంది. ఇక మధ్యపొర అయిన మీడియా, బయటి పొర అడ్వెంటీషియాలు బలంగా ఉండేందుకు రక్తనాళం గోడల్లో ఉండే కొలాజెన్, ఎలాస్టిక్ అనే ఫైబర్లు రక్తనాళానికి సపోర్ట్ చేస్తుంటాయి. ఈ ఫైబర్లే రక్తం ఒత్తిడి పెరిగినా... వేగం పెరిగినా... రక్తనాళానికి సాగే గుణాన్ని, ఆ ఒత్తిడిని తట్టుకునే గుణాన్ని ఇస్తాయి. కొందరిలో మార్ఫన్ సిండ్రోమ్ కారణంగా... పుట్టుకతోనే కొలాజెన్ తక్కువగా ఉంటుంది. వారు పెరుగుతున్న కొద్దీ ఉన్న కొద్దిపాటి కొలాజెన్ కాస్తా తగ్గిపోతూ ఉంటుంది. దాంతో రక్తనాళం బలహీనమవుతుంది. ఒక్కోసారి అది వాచిపోయి, దాని పరిమాణం పెరుగుతుంది. దాంతో ఛాతీ నొప్పి, ఊపిరితీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యను అశ్రద్ధ చేస్తే రక్తనాళం పగలడం లేదా రక్తనాళాల గోడలు చీలే అవకాశం ఉంది. అయోర్టా మాత్రమే కాకుండా... మైట్రల్ వాల్వ్‌కు సంబంధించిన సమస్యలు కూడా మార్ఫన్ సిండ్రోమ్‌లో తలెత్తవచ్చు. అంతేకాదు... కిడ్నీలకు రక్తసరఫరా ఆగిపోయి అవి దెబ్బతింటాయి. మెదడుకు రక్తసరఫరా తగ్గి పక్షవాతం వస్తుంది. ఇలా దాదాపు అన్ని అవయవాలూ దెబ్బతిని మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కి దారితీసే ప్రమాదం ఉంది.



**చికిత్స ఎలా?** ఇది పుట్టుకతో వచ్చే జన్యుసంబంధమైన వ్యాధి కావడంతో... వ్యాధి మొత్తానికి ఒకేవిధమైన చికిత్స ఉండదు. దీనితో ఏ అవయవం ప్రభావితమైతే... ఆ అవయవానికి సంబంధించిన చికిత్స అందించాల్సి ఉంటుంది. ఉదాహరణకు అయోర్టా ప్రభావితం అయినప్పుడు, అవసరమైన కొందరిలో 'బెంటాల్స్ ప్రొసిజర్' అనే అత్యవసర శస్త్రచికిత్స ప్రక్రియ ద్వారా పరిస్థితిని చక్కదిద్దాల్సి ఉంటుంది. అలాగే కంటికి సంబంధించిన సమస్యలు చాలా తరచుగా కనిపిస్తుంటాయి. ఉదాహరణకు ఈ బాధితుల్లో సగం మందికి పైగా వారి కళ్లలోని లెన్స్ జారిపోతుంది. అలాగే కాటరాక్ట్, గ్లకోమా వంటివి చాలా చిన్నవయసులోనే, చాలా ముందుగా వస్తుంటాయి. రెటీనా సమస్యలూ ఉంటాయి. ఈ వైవిధ్యమైన లక్షణాలూ, ప్రభావాలు ఉన్నందున... బాధితుల సమస్యకు అనుగుణంగా చికిత్స అవసరమవుతుంది.



## జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిజాంపేట్‌లోని తన కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, డాక్టర్ దాసి నాగరాజు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్‌రామ్ అంటరానితనం వంటి ఎన్నో అవమానాలను భరించారని, అయినప్పటికీ ఉన్నత చదువులు చదివారని, అనంతరం రాజకీయాల్లో ప్రవేశించి భారత ఉప ప్రధానమంత్రిగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా, రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, సుమారు 5 దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో దేశానికి సేవలందించారని అభినందించారు. దేశంలో హరితవిప్లవం విజయవంతం కావడంలో జగ్జీవన్‌రామ్‌ది కీలకపాత్ర అని దాసి నాగరాజు అన్నారు. దేశంలో ఎక్కువకాలం ఆయన కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారని, కేంద్ర కేబినెట్‌లో కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయ, రక్షణ రంగాల్లో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా కూడా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఆయన 1936-1986 మధ్య కాలంలో సుమారు 50 ఏళ్ల పాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా రికార్డు సాధించారని తెలిపారు. దళిత హక్కుల సాదనం కోసం అనేక పోరాటాలు చేశారని, జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలను జగ్జీవన్‌రామ్ ఎప్పుడూ ఏకీభవించేవారని, అంటరానితనం నిర్మూలించేందుకు జగ్జీవన్‌రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ స్వాతంత్ర్యోద్యమంలోనూ, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారని గుర్తు చేశారు. దేశ ప్రజలు, యువత ఆయన ఆశయాలను గుర్తించాలని డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసెఫ్, ఎస్సీ మోర్చ ఎన్ఎంసీ అధ్యక్షులు కొంకి రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన శ్రీను బాబు

### మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి

### బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



**మంథని( ప్రశ్న న్యూస్)**-అట్టడుగు వర్గాల అభ్యున్నతి ,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మంథని పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పులమాల వేసి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ కౌన్సిలర్ హనుమంతు బూడిది శంకర్ మంథని సత్యం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ జిల్లా కోర్టులో క్రీడా పోటీలు



కాప్రా(ప్రశ్న న్యూస్)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయస్థానంల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఉద్యోగ నిర్వహణలోని ఒత్తిడి తగ్గించేందుకు ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి న్యాయస్థానంల ఉద్యోగులు సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్ లు పేర్కొన్నారు. మల్కాజి గిరి, మేడ్చల్, కూకట్ పల్లి కోర్టు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా ఉద్యోగుల్లో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు దుర్గాప్రసాద్, కమలాకర్, రాధాకృష్ణ, ఎండి. ఖాజా, ప్రవీణ్ గౌడ్, అనిత, సునీత, జ్యోతిర్మయిలతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అనగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి, డి. పెద్దిరాజు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

## వాడ దెబ్బ తగిలి చనిపోయిన వారి కుటుంబాన్ని పరమశించిన ఆడారి



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం బాజీ జంక్షన్ 91వ వార్డు లక్ష్మీ నగర్ లో తీడా బాబురావు(అప్పారావు) అనే వ్యక్తి పెన్షన్ తీసుకోవడానికి వెళుతుండగా వడదెబ్బకు గురై మృతి చెందాడు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ , జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల వాలంటీర్ల ద్వారా ఇంటికొచ్చి పెన్షన్ ఇచ్చేవారు ఈ నెల నుండి చంద్రబాబు నాయుడు వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇవ్వకూడదనే నిబంధనతో వాలంటీర్లు ఇవ్వకపోవడంతో సచివాలయానికి వెళుతుండగా ఎండలో వడదెబ్బకి గురై ఇతను చనిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 60 వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ డిపో లో బాబు జాగ్జీవన్ రామ్ వేడుకలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ డిపో లో శుక్రవారం బాబు జాగ్జీవన్ రామ్ జయంతోత్సవాలను ముషీరాబాద్ డిపో మేనేజర్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ కిషన్ రావు మాట్లాడుతు భారత మాజీ ఉప ప్రధాని, సమాతవాది డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై అడుగులు వేద్దామని అంతటీ మహనీయుని అడుగు జాడల్లో నడవాల్సిన అవసరముందని అన్నారు. జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని కార్మిక శాఖ మంత్రిగా నేడు అమలవుతున్న అనేక కార్మిక చట్టాలకు సంస్కరణలు తెచ్చిన మహానీయుడు జగ్జీవన్ రామ్ అని ఎమ్ ఎఫ్ చందర్ అన్నారు.ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ కిషన్ రావు.. ఎమ్ ఎఫ్ చందర్ అసిస్టెంట్ మేనేజర్ కళ్యాణి,, ఏ ఎమ్ ఎఫ్ శివాలాల్, ఆఫీస్ సిబ్బంది ఏడీసి లూ డ్రైవర్, కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 7న విశాఖ కళాకారుల ఉగాది వేడుకలు

### - జాతీయ, అంతర్జాతీయ కళాకారులకు 'ప్రతిభా పురస్కారాలు



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం డబగార్డెన్స్ విజేఫ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సేవా సంఘం సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఏడవ తేదిన ఉగాది ఉత్సవాలను నిర్వహిస్కున్నట్టు సిని నిర్మాణం, ఉపకార్ స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కంచర్ల అచ్చుత రావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వి. జె.ఎఫ్. ఫ్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ కనబరుస్తున్న కళాకారులను గుర్తించి గౌరవించడం గర్వించదగ్గ విషయ మన్నారు. సంస్థ అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతూ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ 20న జబర్ద్ ఆర్టిస్ట రాపేటి అప్పారావు, ఎ.యు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని జాతీయ నైత్యకళాకారిణ గోక డింపుల్ ( స్కూల్ ఆఫ్ థియే టర్ ఆర్ట్స్), ప్రముఖ కుచిపుడి నృత్య దర్శకుడు టి. సందీప్, పల్సర్ బైక్ జాన్సి, సిని కొరియో గ్రాఫ్ ర్ సిహెచ్. రమేష్ మాస్టర్, పౌరాణిక యడ్ల గోపాలరావు, హరికథా కళాకారులు నారాయణ భాగవతార్, ప్రముఖ సినీ గాయకులు ఇతేషసాయి, , రమేష్ పట్నాయక్, నాటకరంగ ప్రముఖులు పి. పి. శివప్రసాద్, ఎస్. దేవిడ్ రాజా(నంది, గ్రఫీ) ఇంద్రజాలికుడు కె. అమర్ నాథ్, డోనాల్డ్ ఆర్ఫిస్ బోట్టు నాగేశ్వరరావులకు "ఉగాది విశిష్ట కళా ప్రతిభా పురస్కారాలు ప్రదానం . చేస్తున్నా మన్నారు. సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాలు మాట్లాడుతూ గత ఏడేళ్ళగా సంస్థ ఉగాది వేడుకలను కళాకారుల కుటుంబ సభ్యులతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. విశాఖ కళా ప్రతిభను పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రామేశ్వరి, ఇండియన్ ఫోక్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ దర్శకులు" మెహర్ ప్రసాద్, కన్నం వెంకట రమణరావు తదితరలు పాల్గొన్నారు.

## రసవత్తరంగా రాజకీయాలు

### - మామ, అల్లుళ్ల పోటీ

**విశాఖపట్టణం :** ఆమదాలవలస నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ నియోజకవర్గంలో మామా అల్లుళ్ళ మధ్య పోటీ నెలకొనగా స్వతంత్ర అభ్యర్థి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రజలలోకి వెళ్తున్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ్మినేని సీతారాం మరోసారి ఆమదాలవలస నుంచి బరిలోకి దిగుతున్నారు. 10వ సారి ఆయన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ పడుతున్నారు. ఆయన స్పీడ్ కి అడ్డుకట్టు వేసేందుకు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ ప్రయత్నాలు సాగిస్తున్నారు.అటు తమ్మినేని సీతారాం ఇటు కూన రవికుమార్ లు పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నా రు. వైకాపాలో ఉంటూ ఆ పార్టీలో జరిగిన అవమానాలతో రాజీనా మా చేసిన సువ్వారి గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్దమై ప్రచా రం చేసుకుంటున్నారు. దీంతో ముగ్గురు నాయకులు కూడా నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రచారాలను నిర్వహి స్తున్నారు. వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాం ఆమదాలవలస సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ ఎన్నికలలో ఆయన తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ ను బరిలోకి దింపా లని భావించారు. అయితే వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికలలో తమ్మినేని సీతారాంనే పోటీ చేయాలని స్పష్టం చేయడంతో ఆయన బరిలో నిలిచారు. ఆమదాలవలస వైకాపా అభ్యర్థిగా ఆయననే పార్టీ ప్రకటించింది. దీంతో తమ్మినేని సీతారాం నియోజ కవర్గంలో ప్రచారాన్ని ప్రారంభించారు.ఆమదాలవలస నియోజక -వర్గంలో ఆమదాలవలస మున్సిపాల్టీతో పాటు ఆమదాల వలస మం డలం, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాలు ఉండగా వాటిలో రోజుకో ప్రాంతంలో తమ్మినేని ప్రచారాన్ని సాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తూ మరోసారి వైకాపాకి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల చెంతకే ప్రభుత్వ సేవలను తీసుకువచ్చిన, లబ్ధిదారులకి నేరుగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఇదే సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలను నమ్మవద్దని కూడా ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఆమదాలవలస నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ లను రానున్న ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకి తెలియజేస్తున్నారు. ఇంటింటి వెళ్ళి ప్రజలను కలుసుకు ంటూ వారి మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఆమదాలవలస నియోజకవర్గం నుంచి తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న కూన రవికుమార్ కూడా గ్రామాలలో తిరుగుతున్నారు. ఇంటింటికి వెళ్ళి విస్తృత ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్ర ం అభివృద్ధి చెందుతుందని, ఆయన వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారని ప్రజలకి వివరిస్తున్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో ప్రజలపై భారాలను మోపారని, చార్జీల మోత మ్రోగించారని తెలియజేస్తున్నారు. వైకాపా నేతల అవినీతి, అక్రమాల కు అడ్డుకట్టు వేయాలంటే రాష్ట్రంలో తెదేపా, జనసేన, బిజెపిల ఉమ్మడి ప్రభుత్వం రావాలని కూన రవికుమార్ తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు

. తెదేపా, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కూన రవికుమార్ తో పాటు ప్రచార కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొంటున్నారు.రానున్న ఎన్నికలలో ఆమదాలవలస నుంచి తనను, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు గా కింజరాపు రామ్మోహన్నాయుడును గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంలు వరుసకి మామా అల్లుళ్ళు కాగా వారి మధ్య పోటీ రసవత్తరంగా మారింది. 2009 నుంచి వరుసగా జరుగుతున్న ఎన్నికలలో తమ్మినేని సీతారాం, కూన రవికుమార్ లు ఆమదాలవలస నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డేపల్లి సత్యవతి అక్కడ గెలుపొందగా 2014లో కూన రవికుమార్ తెదేపా అభ్యర్థిగా విజయం సాధించారు

## శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం సింహాచలం

విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ ) విశాఖపట్నం సింహగిరి కొండ పై విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ దంపతులు శ్రీ శ్రీవరహా లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు

వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి స్వాగతం పలికి ముందుగా కప్ప స్తంభం ఆలింగణం తదుపరి బేడా మండపం ప్రదక్షిణ చేసి స్వామి వారి దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆలయ కార్య నిర్వహణ అధికార శ్రీనివాసమూర్తి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు



# ఫారెస్టు గార్డుపై దాడి



**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం అన్నారం అటవీ పరిధిలో ఫారెస్ట్ గార్డు పై పోడు సాగుదారుడు దాడి చేసాడు. ఫారెస్ట్ భూమిలోని కుంటకు గండి కొట్టడాన్ని అడ్డుకున్న ఫారెస్ట్ గార్డు తలపై పారతో పోడు సాగుదారుడు చుక్క దాడి చేసాడు. గాయాల పాలైన ఫారెస్ట్ గార్డును కొత్తగూడెం తరలించారు.

## వాహనాల తనిఖీల్లో 4,73,500/- రూపాయలు సీజ్



**గద్వాల** లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టి 4,73,500/- రూపాయలను సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ తెలిపారు.గురువారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి రశీదులు లేని 2,76,000/- రూపాయలను ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు నందు 1,97,500/- రూపాయలను సీజ్ (మొత్తం 4,73,500/- రూపాయలు) చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ గారు తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## బాబు జగ్ జగ్జీవన్ రామ్‌కు సీఎం రేవంత్ నివాళులు

**హైదరాబాద్** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, పట్నం మహేందర్ రెడ్డి, ఇతర నేతలు పాల్గోన్నారు.

## అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్

**అనంతపురం** అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్ నియమితులయ్యారు. ఉత్తర్వులు వెలువడ్డ నిన్న సాయంత్రమే జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్ బాధ్యతలు చేపట్టారు. అనంతపురం ఎపి ఎస్పీ బెటాలియన్ కమాండెంట్గా అమిత్ బర్దార్ పనిచేస్తున్నారు. అంతకు మునుపు ఆయన సిఐడి ఎస్పీగా పనిచేశారు. 2019 ముందు శ్రీకాకుళం ఎస్పీగా పనిచేశారు. ఇప్పుడు ఆయన్ను అనంతపురం జిల్లా ఎస్పీగా నియమించారు. ఉత్తర్వులు వచ్చిన వెంటనే నిన్న సాయంత్రం ఆయన ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పలువురు పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని నూతన ఎస్పీ సూచించారు.

## బాబా అనువాదకుడు పాడే మోసిన మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి** శ్రీ భగవాన్ సత్య సాయి బాబా గారికి అత్యంత సన్నిహితులు ప్రొఫెసర్ అనిల్ కుమార్ భౌతికాయనికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనిల్ మరణ వార్త ను తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె పుట్టపర్తి లోని చిత్రావతి రోడ్డు లోనీ అనిల్ కుమార్ నివాసానికి విచ్చేసి అయన భౌతికాయనికి నివాళి అర్పించారు. అక్కడ నుంచి వైకుంఠ రథం వరకు అనిల్ కుమార్ పాడే మోశారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయి బాబా అనువాదకుడు అనిల్ కుమార్ అందరి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు అని కొనియాడారు. సత్యసాయి సేవలో తరించిన ధన్యజీవి అనిల్ కుమార్ గత 50 సంవత్సరాలుగా స్వామి వారి దర్శన,స్పర్శన,సంభాషణ, తో పాటు స్వామి వారితో భారతదేశంలో దక్షిణ భారత, ఉత్తర భారతంలో పర్యటించిన వ్యక్తి అనిల్ కుమార్ అని కొనియాడారు. సుమారు దాదాపు 40 దేశాలలో పర్యటించి సత్యసాయి బాబా వారి సందేశం వినిపించి లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్నారనీ అయన పేర్కొన్నారు. పలువురు భారత రాష్ట్రపతులు, ప్రధానులు, ముఖ్యమంత్రులు ఆయన ప్రసంగాలను ఆసక్తిగా విని ముగ్ధులయ్యారనీ తెలిపారు.ఆంగ్లంలో మంచి వక్తగా ,విద్యావేత్తగా, పుస్తక రచయితగా అయన రాణించారనీ తెలిపారు. రష్యన్, జపనీస్, ఆస్ట్రేలియా దేశం ఏదైనా ప్రాంతం ఏదైనా లక్షలాదిమంది సాయి భక్తులు చివరిగా... నాలాంటి అతి సామాన్యమైన వ్యక్తిని... ఎంతో ప్రేమగా పేరు పెట్టి పిలిచి ఆప్యాయత పంచేవారనీ కొనియాడారు అందరిని తన మాట వాక్చాతుర్యంతో కట్టిపడేసే అనిల్ కుమార్ మన మధ్య భౌతికంగా లేకపోయినా ప్రజల్లో గుండెల్లో శాశ్వతంగా ఉంటారని తెలిపారు. అనిల్ కుమార్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అయన దేవుణ్ణి ప్రార్థించారు.మాజీ మంత్రి తో పాటు టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ , శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ రఫీ, పుల్ల ప్ప, దేవనాథ్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ అభ్యర్ధి రుద్రరాజు

**రాజానగరం** కోరుకొండ లక్ష్మీ స్వామి ఆలయ వద్ద పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కోరుకొండ గ్రామంలో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు నాయకులతో అయన సమావేశమైయారు. రుద్రరాజు మాట్లాడుతూ రైతులు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రుద్రరాజు అన్నారు. పేద ప్రజలు ఆనందంగా ఉండాలంటే రాబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ పార్టీ 9 సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకు రాబోతుందని రాజు అన్నారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## నంద్యాలలో నారా భువనేశ్వరి పర్యటన

**నంద్యాల** నంద్యాలలో నారా భువనేశ్వరి పర్యటన కొనసాగింది. నంద్యాలలోని 13,34 వ వార్డులో చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతి చెందిన వారిని నారా భువనేశ్వరి పరామర్శించారు. నారా భువనేశ్వరి మాట్లాడుతూ..టిడిపి పార్టీని ప్రారంభించింది ఎన్టీఆర్ అని,పార్టీని ముందుకు నడిపించింది నారా చంద్రబాబు నాయుడని అన్నారు.ఎన్టీఆర్ టిడిపి పార్టీ పెట్టి తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు. అన్న క్యాంటీన్లో ఒక ఏడాదిలోనే 7.5 కోట్ల మంది భోజనం చేశారన్నారు.పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వం మూసివేసి,పేద వాళ్ళ కడుపు కొట్టారని మండిపడ్డారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక ఏపీకి ఒక్క పెట్టుబడి కూడా రాలేదు. కానీ,ఏపీ నుండి కంపెనీలు పక్క రాష్ట్రానికి వెళ్లిపోయాయి.వైసిపి రాక్షస పాలనలో ఏపీని గంజాయి,డ్రగ్స్ కు కేంద్రంగా మార్చారని అన్నారు.రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని వైసిపి ఏరులై పారిస్తుంది, కల్తీమద్యం తాగిన వారు అనారోగ్యానికి గురై చనిపోతున్నారు.రానున్న ఎన్నికలలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులని గెలిపించాలని కోరారు.

## పాంచ్ న్యాయ్‌తో కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. 48 పేజీల మేనిఫెస్టోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ విడుదల చేశారు. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది.రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50% పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది.

### పూర్తి హామీల జాబితా ఇదే...

1. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది.
2. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50% పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50% పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది.
3. ఆర్థికంగా వెనకబడిన వర్గాలు వర్గానికి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది.
4. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఇక ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు ఇస్తామని తెలిపింది.
5. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది.
6. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది.
7. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చింది. యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన, పెట్రోల డీజిల్ ధరల తగ్గింపు, రైల్వే ప్రైవేటీకరణ నిలిపివేత లాంటివీ ఈ మేనిఫెస్టోలో చేర్చింది.

## రికార్డు స్థాయిలో విదేశీమారక నిల్వలు

**ముంబై :** కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25లో జరిగిన మొదటి ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఫలితాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ ఎంపీసీ సమావేశం ఏప్రిల్ 03 బుధవారం నాడు ప్రారంభమైంది, ఈ రోజు ఉదయం వరకు 3 రోజుల పాటు కొనసాగింది. ద్వైమాసిక (2 నెలలకు ఒకసారి) ద్రవ్య పరపతి విధాన సమీక్షలో, రెపో రేటులో ఆర్‌బీఐ ఎంపీసీ ఎలాంటి మార్పులు చేయలేదు. అందుకే రెపో రేటును గతంలో లాగే 6.50 శాతం వద్దే కొనసాగించామని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

రివర్స్ రెపో రేటు 3.35 శాతం వద్ద, బ్యాంక్ రేటు కూడా 6.75 శాతం వద్ద స్థిరంగా ఉంచారు. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ 5:1 మెజారిటీతో పాలసీ రేట్లపై నిర్ణయం తీసుకుంది.

1. భారతదేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 645.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, 29 మార్చి 2024న ఈ రికార్డ్ సాధ్యమైంది. కొంతకాలం క్రితం, మన దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ ఈ సమస్యపై నిశితంగా దృష్టి పెట్టి పరిష్కరించింది. కేంద్ర బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని కొనసాగించింది. 2. ప్రధాన ద్రవ్యోల్బణం రేటులో తగ్గుతోంది. కానీ, ఖీఃఎ లక్ష్యమైన 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీనిని నియంత్రిత లక్ష్యానికి తీసుకురావడం మా ప్రాధాన్యతల్లో ఒకటి.
3. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా, అఖఎ ఇన్‌ఫ్లేషన్‌ను (వినియోగదారు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం) నిర్దేశించిన పరిధిలోకి తీసుకురావడం అవసరం.
4. కీలక ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఖీఃఎ సిద్ధంగా ఉంది. ఆర్‌బీఐ లక్ష్యమైన 4 శాతానికి ద్రవ్యోల్బణాన్ని తీసుకురావడంలో ఓఖఅ నిబద్ధతగా పని చేస్తుంది.
5. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, సముద్ర వాణిజ్య మార్గాల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచ స్థాయిలో ఆందోళన ఉంది.
6. ఆర్థిక వ్యవస్థలో ఉదారవాద వైఖరిని ఉపసంహరించుకోవాలన్న నిర్ణయానికి ఖీఃఎ ఓఖఅ కట్టుబడి ఉంది.

7. 2024-25 ఆర్థిక సంవత్సరంలోని 1, 3, 4 త్రైమాసికాల్లో ఆర్థిక వృద్ధి రేటు ( 7 శాతం లేదా అంతకంటే ఎక్కువగా నమోదయ్యేలా లక్ష్యం నిర్దేశించారు. రెండో త్రైమాసికానికి మాత్రమే 6.9 శాతం లక్ష్యంగా పెట్టుకున్నారు.
8. భారత ఆర్థిక వ్యవస్థలోని బలానికి అనుగుణంగా భారతీయ రూపాయి స్థిరంగా ఉంది, పటిష్టమైన పునాదిపై ఉన్నట్లు కనిపిస్తోంది.
9. దేశంలో ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడుల మొత్తం వేగంగా పెరుగుతోంది.
10. ఆహార ద్రవ్యోల్బణం రేటులో నిరంతర హెచ్చుతగ్గులు ఉన్నాయి. అయితే, 2025 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇది ఖీఃఎ నిర్దేశించిన 4 శాతం లక్ష్యం లోపులోకి వచ్చి 3.8 శాతం వద్ద కొనసాగుతుందని అంచనా.

## శాంతి స్వరూప్ కన్నుమూత

**హైదరాబాద్ :** తొలితరం తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. దూరదర్శనలో వార్తలు చదివిన తొలి యాంకర్ ఆయనే. ఆయన స్ఫూర్తితోనే చాలా మంది న్యూస్ ప్రజెంటర్స్‌గా రాణిస్తున్నారు. 1978లో ఉద్యోగంలో జాయిన్ ఆయన 1983 నుంచి వార్తలు చదువుతున్నారు. 2011లో పదవీ విరమణ చేశారు. 1983 బాలన దినోత్సవం సందర్భంగా శాంతిస్వరూప్ తొలి వార్తల బులెటిన్ చదివారు. దూరదర్శన్ ఛానల్‌లో సాయంత్రం 7 గంటలకు ఈ వార్తలు ప్రసారం అయ్యాయి. అందులో మొదటి వార్తగా బాలల దినోత్సవం సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు ప్రారంభించారు అని చదివారు. ఇలా 15 నిమిషాల పాటు తెలుగులో తొలి వార్తల బులెటిన్ ప్రజలకు పరిచయం చేశారాయన. అప్పటి నుంచి మొదలైన ఆయన ప్రస్తానం 2011 వరకు నిర్విఘ్నంగా కొనసాగింది. తెలుగు వార్తా చరిత్ర చెబితే శాంతి స్వరూప్‌కి ఒక చాప్టర్ ఉంటుంది.

## తగ్గుతోన్న ద్రవ్యోల్బణం

**ముంబై :** వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆశించిన కామన్ మ్యాన్ మరోమారు నిరాశకు గురయ్యాడు. రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ ఈసారి కూడా పాలసీ రేటులో (రెపో రేట్) ఎలాంటి మార్పు చేయలేదు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన అనంతరం రెపో రేటును స్థిరంగా ఉంచేందుకు ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎంపీసీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటును మార్చకూడదని నిర్ణయించారు.రేపో రేట్ సహా కీలక బ్యాంక్ రేట్లను సమీక్షించేందుకు బుధవారం (03 ఏప్రిల్ 2024) ప్రారంభమైన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం, ఈ రోజుతో కలిపి మూడు రోజులు కొనసాగింది. సమావేశం అనంతరం, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ ఆర్బీఐ ఎంపిసి మీటింగ్ ఫలితాలను ప్రకటించారు. రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచాలని మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. రెపో రేటులో ఎలాంటి మార్పు చేయకుండా ముగిసిన ఏడో వరుస సమావేశం ఇది. ఈ ఏడాది జూన్‌లో ఆర్బీఐ ఎంపిసి తదుపరి మీటింగ్ ఉంటుంది. అప్పటి వరకు, మరో రెండు నెలల పాటు ఇదే రేట్ కొనసాగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఎంపీసీ చివరిసారిగా రెపో రేటును 14 నెలల క్రితం, 2023 ఫిబ్రవరిలో మార్చింది. అప్పట్లో రెపో రేటును 6.50 శాతానికి పెంచారు.రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఏప్రిల్ 03న ప్రారంభమై ఈ రోజుతో ముగిసింది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో, రెండు నెలల వ్యవధి చొప్పున మానిటరీ పాలసీ కమిటీ సమావేశం అవుతుంది. ఇలా ఒక ఫైనాన్షియల్ ఇయర్‌లో మొత్తం ఆరు మీటింగ్స్ జరుగుతాయి. ఏప్రిల్ 01, 2024 నుంచి ప్రారంభమైన 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది మొదటి ఎంపిసి సమావేశం. దీనికి ముందు, మార్చి 31, 2024తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆరు సమావేశాలు జరిగాయి, ఆ ఆరు సమావేశాల్లోనూ రెపో రేటు 6.50 శాతం వద్ద మార్పు లేకుండా కొనసాగించారు.ప్రస్తుతం చిల్లర ద్రవ్యోల్బణం 5 శాతానికి పైగానే కొనసాగుతోంది. రిజర్వ్ బ్యాంక్ దానిని 4 శాతం దిగువకు తీసుకురావాలని భావిస్తోంది. 2024 ఫిబ్రవరి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.09 శాతంగా నమోదైంది. మార్చి నెల గణాంకాలు ఇంకా విడుదల కాలేదు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు అద్భుతంగా ఉంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. మార్చి త్రైమాసికం లెక్కలు విడుదల కావాల్సి ఉంది. మార్చి క్వార్టర్‌తో పాటు, మొత్తం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 8 శాతానికి పైగా నమోదు కావచ్చని అంచనా వేస్తున్నారు.ఇటీవలి కాలంలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ తగ్గుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పరిస్థితి ఇప్పటికీ అనిశ్చితంగానే ఉందని ఆర్‌బీఐ గవర్నర్ చెప్పారు.

## ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గరుడ్ సుమిత్ సునీల్...

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యం




ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు ఇంటలిజెన్స్ (౹ాఎః) నుండి ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ ప్రకారం జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్వేచ్ఛాయుత, పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తామన్నారు. గతంలో ప్రకాశం జిల్లాలో ట్రైనీ ఐపీఎస్ గా పనిచేశారు.

## ముద్రగడను కలిసిన ఎమ్మెల్సీ కూడుపూడి సూర్యనారాయణ

- ముద్రగడ మహోన్నతమైన వ్యక్తి
- పదవుల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదు
- రాష్ట్ర భవిష్యత్తు కోసమే ముద్రగడ వైసీపీలోకి వచ్చారు
- ముద్రగడ ప్రభావంతో రాష్ట్రంలో వైసిపి విజయం సాధిస్తుంది.
- ఎమ్మెల్సీ కూడిపూడి సూర్యనారాయణ

**కిర్లంపూడి...** కిర్లంపూడి ముద్రగడ నివాసంలో పిఠాపురం నియోజకవర్గ శెట్టిబలిజిల ఆత్మీయ సమావేశం ముద్రగడ ఆధ్వర్యంలో జరిగింది.ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కూడుపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం నీతి నిజాయితీ గల మహోన్నతమైన వ్యక్తి అని, పదవుల కోసం అధికారం కోసం రాకులాడే వ్యక్తి కాదని కూడిపూడి సూర్యనారాయణ రావు పేర్కొన్నారు.ముద్రగడ కొన్ని దశాబ్దాల కాలం నుండి రాజకీయంలో మంచి పదవుల పొంది పదవులను సైతం రాజీనామా చేసిన వ్యక్తి అని, ఈ రోజుల్లో పదవుల కోసం ప్రాకులాడే వ్యక్తులు ఉన్నారని ఇటువంటి సమయంలో పదవులతో పని లేకుండా ఎక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి జగన్ చేసిన సంక్షేమ పథకాలకు ముద్రగడ ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో శెట్టిబలిజిలు బీసీలు ఎక్కడ ఉన్న అందరూ ఏకతాటిపై కొచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ ను గెలిపించాలన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు పెద్దపీట వేసిందని చంద్రబాబు బీసీలను మోసం చేసి పబ్బం గడుపుకుంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని చంద్రబాబు తీరుపై సూర్యనారాయణ మండిపడ్డారు.ముద్రగడ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గంలో శెట్టి బలిజ కులస్తులందరూ పిఠాపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముద్రగడ తన నివాసానికి వచ్చిన శెట్టి బలిజ వర్గీయులకు ముద్రగడ తనయుడు గిరిబాబు సాదరంగా ఆహ్వానించారు ముద్రగడ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అభిమానంతో మీరందరూ వచ్చి నాకు మద్దతు తెలియజేయడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు పిఠాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసి వైయస్సార్ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే, ఎంపీగా, వంగా గీతా, చలమల శెట్టి సునీల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# పార్టీ పేరు మార్పు.?

ప్రకటించేవారు. పార్టీ విస్తరించేందుకు మహారాష్ట్రంలో బిఆర్ఎస్ తరఫున అనే సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఒడిషా నుంచి మాజీ కేంద్రం గిరిధర్ గామాంగ్ ని, ఆయనకుమారుని పార్టీలో చేర్చుకున్నారు. ఈ ఉత్సాహం తో కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కూడా నిర్ణయించారు. పార్టీ పేరు మార్చిన తర్వాత చాలా ఎన్నికలు ఇతర రాష్ట్రాల్లో వచ్చినా పోటీ చేయలేదు. చివరికి కర్నాటక ఎన్నికల్లో పోటీ చేయలేదు. తెలంగాణలో ఎన్నికల్లో బిఆర్ ఎస్ ఓడిపోయింది.

## పేరు మార్పుతో ప్రజలకు దూరమయ్యామని నేతల ఆవేదన

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చాలా మంది ఒకే అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే పేరు మార్పు వల్లే ఓడిపోయామని. మళ్లీ టీఆర్ఎస్ గా మార్చాలని కడియం శ్రీహరి వంటి వారు మూడు నెలల కిందటే డిమాండ్ చేశారు. చివరికి ఆయన కూడా పార్టీ మారిపోయారు. టిఆర్ఎస్ అనేది తెలంగాణ సెంటిమెంట్ తో పుట్టిన పార్టీ. దీనిని బిఆర్ ఎస్ గా మార్చగానే పార్టీ సెంటిటమెంటుకు దూరమయింది. అదే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. అందువల్ల మళ్లీ తెలంగాణ ప్రజలకు దగ్గిరయ్యేందుకు పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సమితిగా పునరుద్ధరించాలనేది చాలా మంది హైకమాండ్‌కు చెబుతున్న మాట. ఆ తర్వాత చాలా మంది నేతలది అదే అభిప్రాయం.

## పార్టీకీ పేరు కలిసి రాలేదన్న అంచనా - మార్పు వైపే కేసీఆర్ మొగ్గు.?

కేసీఆర్ కుపార్టీ పేరు మార్పు అచ్చి రాలేదని గట్టి నమ్మకం ఉందని క్యాడర్ నమ్ముతోంది. కేసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే అవకాశం లేదు. బిఆర్ ఎస్ ను కాపాడుకోవడమే కష్టమన్నట్లుగా మారింది. అందుకే పేరు మార్పు కోసం న్యాయనిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నట్లుగా చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిస్థితిని బట్టి వెంటనే పేరు మార్చి.. ఎన్నికల సంఘానికి తీర్మానం పంపే అవకాశం ఉంది. పేరు తప్ప టీఆర్ఎస్ లో ఏమీ మారలేదు. ఇప్పుడు ఆ పేరు మార్పు కూడా ఉపసంహరించుకోవాలనుకుంటున్నారు. అయితే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉంటుందా.? ఉండదా.? అన్నది ఆ తర్వాత పరిణామాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. కానీ ఓ ప్రయత్నం అయితే చేసినట్లవుతుంది.

# ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన కాంగ్రెస్

పాంచ్‌న్యాయ్ పేరిట ఈ హామీలను రూపొందించింది. యువత, మహిళలే లక్ష్యంగా చేసుకుని రూపొందించిన మేనిఫోస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారంటీలను చేర్చింది. గత పదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఇంధనం ధరలను తగ్గిస్తామని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. సైనిక నియామకాల విషయంలో కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. తిరిగి పాత విధానాన్నే కొనసాగిస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అలాగే మహిళలకు ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపింది. రైతులను ఆకట్టుకోవడం కోసం పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని స్పష్టం చేసింది. అంతే కాకుండా వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు కల్పించే అంశాన్ని సైతం మేనిఫెస్టోలో చేర్చింది. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. నిరుద్యోగ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని యువతను తమవైపు తిప్పుకోవడం 30 లక్షల ఉద్యోగాలిస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను రద్దు చేస్తామని కాంగ్రెస్ తెలిపింది.

రూ.5000 కోట్లతో యువతకు స్టార్టప్ ఫండ్, నిరుద్యోగ భృతి ద్వారా జాబ్స్ లేని యువత ఖాతాల్లోకి నగదు బదిలీ, విద్యా రుణాల వడ్డీ రేటు తగ్గింపు, చిన్నతరహా పరిశ్రమల రుణాలను కొంతమేరకు మాఫీ చేసి.. తక్కువ వడ్డీకి రుణాల పంపిణీ, దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణీ వంటి హామీలు గుప్పించింది. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. సంక్షేమంపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టి ఈ మేనిఫెస్టోను రూపొందించింది. ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీలు మేనిఫేస్టోను విడుదల చేశారు. 'దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తున్న వారికి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి ఈ పోరాటం మేము గెలిచిన తర్వాత ప్రజలలో అత్యధికుల ప్రయోజనాలను కాపాడుతాం భారత్ 2-3 సమూహాలతోనే నడపదని, అది అత్యధిక మెజారిటీ ప్రజలతో నడుస్తుందని నిర్ధారిస్తుంది. గుత్తాధిపత్య, వ్యాపారాల మధ్య సరసమైన పోటీ ఉన్న దేశం మనది ఈ ఎన్నికలు ప్రాథమికంగా భిన్నమైనవి. ప్రజాస్వామ్యం ఇంతకంటే ప్రమాదంలో పడిందని నేను అనుకోను.' అని మేనిఫెస్టో విడుదల తర్వాత కాంగ్రెస్ ట్వీట్ చేసింది.

## పూర్తి హామీల జాబితా ఇదే

1. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది.
2. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50% పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50% పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది.
3. ఆర్థికంగా వెనకబడిన వర్గాలు వర్గానికి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది.
4. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఇక ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు ఇస్తామని తెలిపింది.
5. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది.
6. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది.
7. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చింది. యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన, పెట్రోల డీజిల్ ధరల తగ్గింపు, రైల్వే ప్రైవేటీకరణ నిలిపివేత లాంటివి ఈ మేనిఫెస్టోలో చేర్చింది.

# ఇక సీబీఐ వంతు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పటికే ట్విస్టుల మీద ట్విస్టులు చోటుచేసుకుంటుండగా ఇప్పుడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే జ్యుడీషియల్ రిమాండ్ ఖైదీగా తీహార్ జైలులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విచారించేందుకు సీబీఐ కూడా రంగంలోకి దిగింది. కవిత విచారణకు అనుమతి కోరుతూ ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో సీబీఐ పిటిషన్ కూడా దాఖలు చేసింది. అయితే సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌కు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కవిత స్టేట్ మెంట్ రికార్డు చేసేందుకు అనుమతివ్వాలని కోరగా అందుకు కూడా పర్మిషన్ ఇచ్చింది. అయితే విచారణకు ఒకరోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని సీబీఐకి సూచించింది కోర్టు. మహిళా కానిస్టేబుల్ సమక్షంలోనే విచారించాలని కోర్టు ఆదేశించింది. దీంతో తీహార్ జైలులోనే కవితను సీబీఐ విచారించనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల ముడుపులు ముట్టజెప్పటంపై కవితను సీబీఐ విచారించనుంది. మరోవైపు బుచ్చిబాబు ఫోన్‌లో ఉన్న సమాచారం ఆధారంగా కూడా విచారించనుంది.

భూముల కొనుగోలు విషయంలోనూ విచారించే అవకాశం ఉన్నట్టు సమాచారం.కాగా గతంలోనూ కవితకు సీబీఐ నోటీసులు ఇవ్వగా ఆమె మాత్రం విచారణకు హాజరుకాలేదు. తాను వేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో ఉందని అది తేలేవరకు విచారణకు హాజరుకానంటూ సీబీఐకి కవిత సమాధానం ఇచ్చింది. కాగా ఇప్పుడు విచారణకు సీబీఐ న్యాయస్థానాన్ని అనుమతి కోరగా కేసులో మరింత తీవ్రత పెరగనుంది.

ఒకవేళ కోర్టు అనుమతి ఇస్తే.. జైలులోనే కవితను సీబీఐ విచారించనున్నట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కవితను ఈడీ అధికారులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కవిత తన బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఏప్రిల్ 9 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ కొనసాగనుండగా బెయిల్ పిటిషన్‌పై విచారణ చేసిన న్యాయస్థానం, తీర్పును సోమవారానికి (ఏప్రిల్ 8కు) వాయిదా వేసింది.బెయిల్ పిటిషన్ సమయంలో కవితకు ఎట్టి పరిస్థితుల్లో బెయిల్ ఇవ్వకూడదని న్యాయస్థానాన్ని ఈడీ కోరింది. బెయిల్ ఇస్తే సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఇప్పటికే ఆమెకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ వెల్లడించింది. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదని వివరించింది. మరోవైపు తన కుమారుని పరీక్షల కోసం బెయిల్ అడుగుతుండగా ఇప్పటికే సగం పరీక్షలు అయిపోయాయంటూ వివరించింది. దీన్ని బట్టి చూస్తే కవితకు బెయిల్ రావటం కష్టంగానే ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే సమయంలో రంగంలోకి సీబీఐ ఎంటరవుతుండటంతో కేసులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయన్నది ఉత్కంఠగా మారింది.

# వైనాట్ 200

రాగం అందుకున్నారు. వై నాట్ 200 అంటూ మేమంతా సిద్ధం సభలలో డబుల్ సెంచరీ కొడతానంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు.

## జగన్ టార్గెట్ ఇప్పుడు 200

ఇక ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో ఈ రెండు వందలు ఎక్కడివి అని ప్రజలు చర్చిస్తున్నారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 పార్లమెంటు నియోజకవర్గాలు కలిపి మొత్తం 200 నియోజకవర్గాలు. ఇక ఇదే విషయాన్ని జగన్ జనాలకు చెబుతున్నారు. డబుల్ సెంచరీ కొట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, పేదల పక్షాన పని చేసే తనను గెలిపించడానికి మీరంతా సిద్ధమా అంటూ పదేపదే జనాలను ప్రశ్నిస్తున్నారు.

## జగన్ ప్రజాక్షేత్రంలో భారీ స్పందన

మేమంతా సిద్ధం సభలలో ప్రత్యేకంగా ఎక్కడికి వెళ్లినా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి డబల్ సెంచరీ కొడతాను అంటూ వ్యాఖ్యలు చేస్తున్నట్టుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఇదే విషయాన్ని ఆయన తన వ్యాఖ్యలతో స్పష్టం చేస్తున్నారని చెబుతున్నారు.

## డబుల్ సెంచరీ నినాదంతో జనంలోకి

ప్రస్తుతం ఏపీలో ఎన్నికలు జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న యుద్ధం కాదని జగన్ కు పేద ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమని, పెత్తందారులకు పేద ప్రజలకు జరుగుతున్న యుద్ధమని పేదల పక్షాన తానున్నానని జగన్ చెబుతున్నారు. కడప నుంచి మదనపల్లె వరకు ఎక్కడ బహిరంగ సభ నిర్వహించినా జగన్ డబల్ సెంచరీ నినాదంతో ఏపీలో హ్యాట్రిక్ సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

## జగన్ ధీమాకు కారణం ఇదే

ప్రజాక్షేత్రంలోకి వెళుతున్న జగన్ కు ప్రజల నుంచి వస్తున్న మద్దతు, తాను అందించిన సంక్షేమ ఫలాలు, ఇప్పటికే అనేక సర్వేలు ఏపీలో మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తుందని చెప్పడం వెరసి జగన్ ధీమా పెరిగినట్టుగా ఈ నేపథ్యంలోనే వై నాట్ 200 అంటూ జగన్ డబుల్ సెంచరీ వ్యాఖ్యలు చేస్తున్నట్టుగా చెబుతున్నారు.

# కష్టం ఎక్కడుంటే అక్కడ గద్దలా వాలిపోతా

కరువు అన్నారు. ఈ రోజు లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లోయర్ మానేరు డ్యామ్ ఎంతో అద్భుతంగా ఉండేదని ఎండకాలం తర్వాత కూడా సగం డ్యామ్ నీరు ఉండేదన్నారు. కరీంనగర్ నగరంలో కూడా నీళ్ళు వచ్చేవని కానీ ఇప్పుడు రోజుమార్చి రోజు ఇస్తున్నారన్నారు. మున్ముందు మూడు, నాలుగు రోజులకు ఒకసారి నీళ్ళు ఇస్తారేమో అని విమర్శించారు. 2014కు ముందు కాలిన మోటార్లు, బిందెల కొట్లాటలు కనిపించేవని ఇప్పుడు అదే పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ఇప్పటికీ రైతుబంధు పూర్తిగా వేయలేదన్నారు. 100 రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని తాను చెబితే జాబితా ఇవ్వాలని అధికార పార్టీ అడిగిందని, తాము నాలుగు గంటల్లోనే ఆ జాబితాను ఇచ్చామని గుర్తు చేశారు. వారికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచలేదు పైగా ఒక నెల పెన్షన్ ఎగ్గొట్టారని మండిపడ్డారు. అలాంటి కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికలను రెఫరెండం అనడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను టెంప్ట్ చేసిందన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇగిలిచ్చిన పరిస్థితైందన్నారు. నీటి నిర్వహణ సామర్థ్యం లేక వాటిని ఎలా వాడాలనే విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొంతమంది అసమర్థులైన మంత్రులు వర్షాపాతం తక్కువ ఉంటే మా మీద బద్నాం పెడుతున్నారని అంటున్నారని కానీ పలు జిల్లాల్లో అధిక వర్షపాతం ఉందన్నారు. అధిక వర్షాపాతం ఉండగా పంట ఎండిపోయే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు. చేనేత కార్మికులు దొబ్బితిన్నారు నిరోద్‌లు అమ్ముకొని బతకాలని అవమానిస్తారా అంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గురించి మాట్లాడుతూ తెలంగాణలో అసలు బీజేపీ లేనే లేదన్నారు. బీజేపీకి అభ్యర్థులు లేక మా పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఆ పార్టీ గురించి మాట్లాడుకోవడం అనవసరమన్నారు.

# డైరెక్టుగా నోట్లు ముద్రించి ఇస్తారేమో

సంధించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తామని మేనిఫెస్టోలో కీలక హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా ఆ హామీపై బీజేపీ నేతల నుంచి కౌంటర్ అటాక్ వస్తోంది. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నోట్లు ముద్రించి ఇస్తారేమో అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మళ్లీ అదే స్ట్రాటజీతో ఆచరణ సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందంటూ కిషన్ రెడ్డి ఆరోపించారు. ముందు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మళ్లీ ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# అనపర్తి సీటు మార్పు తప్పదా

**కాకినాడ :** ఏపీలో ఎన్నికల వేళ ఇంకా సీట్లు పంచాయితీ తేలడంలేదు. ఇప్పటికే వైసీపీ రాష్ట్రంలోని అన్ని సీట్లు పూర్తిస్థాయిలో ఖరారు చేసిన పరిస్థితి ఉండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సీట్ల పంచాయితీ తేలడంలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానంపై సందిగ్ధత వీడడంలేదు. ఉమ్మడి పొత్తులో భాగంగా బీజేపీకు కేటాయించిన అనపర్తి సీటు మార్పు అనివార్యం అన్న మాటలు వినిపిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అనపర్తి అసెంబ్లీ నియోజవర్గంలో ముందు నుంచి కూటమి తరపున నల్లమిల్లి రామకృష్ణారెడ్డికే సీటు దక్కుతుందని అంతా భావించారు. ఆయన ముందు నుంచి పూర్తి సన్నద్ధతతో ఉన్నారు కూడా. టీడీపీ తొలిజాబితాలో అనపర్తి నియోజకవర్గం నుంచి రామకృష్ణారెడ్డి పోటీ చేస్తారని కూడా ప్రకటించారు. అయితే ఆ తరువాత ఏర్పడిన బీజేపీతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి సీట్లు కేటాయింపులో మార్పులు తలెత్తాయి. అనపర్తి నియోజకవర్గంలో అనూహ్యంగా బీజేపీకు కేటాయించారు. బీజేపీ నుంచి మాజీ సైనికుడు ఎం.శివకృష్ణంరాజుకు అవకాశం కల్పించింది. దీంతో అనపర్తి నియోజకవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళనబాట పట్టారు. నెగ్గే సీటును ఎందుకు పాడు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనలు రోజుల తరబడి జరగడంతో కూటమి మనసు మార్చుకునే పనిలో పడిందట. నల్లమల్లి రామకృష్ణారెడ్డి అభ్యర్థిత్వాన్ని పునపరిశీలన చేసి అనపర్తి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దింపేందుకు మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

ఇప్పటికే రామకృష్ణారెడ్డి అవసరమైతే ఇండిపెండెంట్‌గా రంగంలో దిగేందుకు నియోజకవర్గం అంతా పాదయాత్ర చేపట్టగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడంతో అధిష్టానం మనసు మార్చుకుందని తెలుస్తోంది..ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరేచోట బీజేపీ పెద్దగా ఆసక్తి కనపరచకపోగా జిల్లా బీజేపీ నాయకులు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం(ఎస్సీ) నియోజకవర్గంపైనే దృష్టిసారించాయి.
గతంలో ఈ నియోజకవర్గం నుంచి ఓసారి బీజేపీ గెలుపొందింది. పార్టీ సీనియర్ నాయకుడు అయ్యాజీవేమా ఇక్కడి నుంచి బీజేపీ నుంచి పోటీచేసి గెలుపొందారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని కూటమి పెద్దలకు బీజేపీ నాయకులు ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే ఈ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ గడ్డి సత్యనారాయణ అనే అభ్యర్థిని ప్రకటించింది. ఆయన ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ సమయంలో ఆయన్ని కదపడం సరైంది కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.పి.గన్నవరం సీటు విషయంలో సందిగ్ధత నెలకొనగా అమలాపురం కూడా పరిశీలిస్తోందని మరో వాదన వినిస్తుంది. ఇక్కడ టీడీపీ నుంచి కూటమి అభ్యర్థిగా అయితాబత్తుల ఆనందరావును పోటీలో పెట్టింది. బీజేపీకు కేటాయించిన సీట్లకు సంబందించి అనపర్తి గనుక మార్చితే ఆ ప్రభావం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడే పరిస్థితి ఉందని చర్చ జరుగుతోంది. మొత్తం మీద అనపర్తి అభ్యర్థిని మారిస్తే ఆ ప్రభావం పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడుతుందని, అది వైసీపీకు కలిసొచ్చే అంశమని పలువురు చెప్పుకుంటున్నారు.

# చనిపోయిన ఉద్యోగికి షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్** చనిపోయిన టీచర్ కు నోటీసులు పంపిన విచిత్ర ఘటన ఇది. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ జడ్పీహెచ్ఎస్ లో ఎన్ .గీత స్కూల్ అసిస్టెంట్(సోషల్)గా విధులు నిర్వహించారు. 2020లో ఆమె బెస్ట్ టీచర్ అవార్డు కూడా అందుకొన్నారు. కానీ, దురదృష్టవశాత్తు క్యాన్సర్తో పోరాడి 2023, మే నెలలో చనిపోయారు. ఇది గుర్తించని విద్యాశాఖ అధికారులు 10వ తరగతి పేపర్లు దిద్దేందుకు రాలేదని షోకాజ్ నోటీసులు పంపడం గమనార్హం. ఇది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# తెలంగాణలో మరో కొత్త జిల్లా.?

గౌడ్ వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలంగా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాలంటూ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న విషయాన్ని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అయితే పవన్ కుమార్ గౌడ్ విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించినట్టు వార్తలు ప్రచారం జరుగుతున్నాయి. ఎంపీ ఎన్నికల తర్వాత జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ కూడా ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తల్లో నిజమేంత అన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పునర్విభజనపై కూడా అంతే స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టి.. ఆగమాగం చేశారంటూ విమర్శలు చేశారు. కాగా ఇప్పుడు సికింద్రాబాద్‌ను మరో జిల్లాగా ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారన్న వార్త ఆలోచింపజేస్తోంది.

# బాబాయిని చంపిన వాళ్లనే శిక్షించలేని నువ్వేం నాయకుడివి.?

పోటీ చేస్తున్నానని చెప్పారు. ధర్మం కోసం ఒకవైపు తాను డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి మరోవైపు ఉన్నారని ఎవరిని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఓ వైపు - వైఎస్ వివేకాను చంపిన వ్యక్తి మరో వైపు

వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారని విమర్శించారు. హంతకులను కాపాడేందుకే జగన్ సీఎం పదవిని వాడుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. హత్యా రాజకీయాలకు ముగింపు పలకాలంటే జగన్, అవినాశ్ ను ఓడించాలని అన్నారు. కడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో ఆమె బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారని షర్మిల అన్నారు.

## వైఎస్ పథకాలు అమలు చేయడం లేదు

ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకొస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రత్యేక హెూదా వచ్చి ఉంటే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉండేవని చెప్పారు.

రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని విమర్శించారు. కడప స్టీల్ ప్లాంట్ పై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉంటే అన్నీ పూర్తయ్యేవని చెప్పారు.

## యాత్రలో పాల్గొన్న వైఎస్ సునీత

బస్సు యాత్రలో వైఎస్ సునీత కూడా పాల్గొన్నారు. తన తండ్రి వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులకు శిక్షపడే వరకూ పోరాడతానని ఆమె చెబుతున్నారు. మామూలుగా సునీత లేకపోతే సునీత తల్లి లోక్ సభకు పోటీ చేయాలని అనుకున్నారు.

కానీ కాంగ్రెస్ హైకమండ్.. షర్మిలను పోటీ చేయమని ఆదేశించడంతో.. షర్మిల పోటీ చేస్తున్నారు. సునీత మద్దతుగా ఉండనున్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి.. వివేకా హంతకుడిగా అభివర్ణిస్తూ చేస్తున్న విమర్శలు హాట్ టాపిక్ అవుతున్నాయి. కడప జిల్లాలో వైఎస్ వివేకా హత్య అంశం కేంద్రంగానే ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

# ఈ బచ్చాకి నేనేంటో చూపిస్తా

ఆ కేసును ఎదుటివాళ్లపై వేసే రకం వీళ్లు.

## రైతుల పరిస్థితి చూస్తే బాధగా ఉంటుంది

రాష్ట్రంలో రైతులు దీనావస్థలో ఉన్నారు, రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలోని మిగతా చోట్ల అప్పుల బాధ తక్కువగా ఉంది, కానీ ఏపీలో రైతుల్లో 93 శాతం మంది అప్పుల్లో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులను దగా చేసింది. 2014లో రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. రైతు రథం కింద ట్రాక్టర్లు ఇచ్చాం, భూసార పరీక్షలు చేసి పోషకాలు అందించాం. కోస్తాలో ఆక్వా కల్చర్ అభివృద్ధి చేశాం. రాయలసీమలో పెద్ద ఎత్తున హార్టీకల్చర్ ను ప్రోత్సహించాం, తద్వారా వ్యవసాయాన్ని లాభసాటి చేశాం.

## ముష్టి వేశాడు

గత ఎన్నికల ముందు రైతులకు రూ.12,500 ఇస్తామని చెప్పాడు కానీ ఇచ్చింది రూ.7,500. కేంద్రం రూ.6 వేలు ఇస్తే, ఈ పెద్ద మనిషి మీకు ఇచ్చింది ముష్టి రూ.7,500. 2014-19 మధ్య ఏపీ ఆక్వాను దేశంలోనే నెంబర్ వన్ చేశాం. ఇవాళ అన్ని ధరలు పెరిగిపోయాయి. ఫీడ్ ధర పెరిగింది, మందుల ధర పెరిగింది, కరెంటు బిల్లులు, ఏఎంసీ సెస్, నీటి ధర, ట్రాన్స్ ఫార్మర్ రేట్లు పెంచారు రూ.1.50కే కరెంటు ఇస్తామని చెప్పి, ఇప్పుడు జోన్, నాన్ జోన్ విధానం తెచ్చాడా, లేదా? నేను ఇప్పుడు హామీ ఇస్తున్నా ఎన్డీయే కూటమి వస్తే ఆక్వా రంగానికి పూర్వ వైభవం తీసుకువస్తాం, మళ్లీ రూ.1.50కే కరెంటు అందిస్తాం. అన్నదాతను ఆదుకుంటాం, రైతును రాజు చేస్తాం ఏడాదికి రైతులకు రూ.20 వేలు ఇస్తాం.

## పవన్ నిస్వార్థమైన వ్యక్తి

మూడు పార్టీల నేతలం కలిసికట్టుగా ఇక్కడికి వచ్చాం. ఎవరి కోసం వచ్చాం? రాష్ట్రం పట్ల అభిమానంతో, పేదలకు అండగా ఉండాలన్న ఆలోచనతో, రాజకీయాలు అంటే వ్యాపారం కాదు సేవాభావం అని చాటిచెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్. ఇక్కడ మా జనసైనికులు ఉన్నారు. వారిలో ఉత్సాహం కనిపిస్తోంది. ఏపీ నష్టపోతోంది, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు, అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోటీ చేయాలి, ఈ రాష్ట్రాన్ని వైసీపీ విముక్త రాష్ట్రంగా మార్చాలి అని పిలుపునిచ్చిన వ్యక్తి పవన్ కల్యాణ్.

## మోదీ నాయకత్వంలో దేశం నెంబర్ వన్ అవ్వడం ఖాయం

రెండో వ్యక్తి నరేంద్ర మోదీ గారు ఈ దేశాన్ని ప్రపంచంలో ఒక అగ్రదేశంగా తయారుచేయాలని అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిన వ్యక్తి నరేంద్ర మోదీ గారు. 2047 నాటికి భారత్ నెంబర్ వన్ దేశంగా తయారవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉండే భారతీయులు అన్ని రంగాల్లో ముందుంటారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో అది సాధ్యమవుతుంది. ఎవరికీ సందేహం అక్కర్లేదు మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీయే కూటమే. కేంద్రంలో ఎన్డీయే కూటమికి 400 సీట్లు రావడం ఖాయం. ఇక్కడ మనకి 160కి పైగా సీట్లు రావాలి, 25 పార్లమెంటు స్థానాలు గెలవాలి. తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే ఎన్డీయే అధికారంలోకి రావాలి.

## జగన్ రెడ్డీ... గొడ్డలి నీ సింబల్ గా పెట్టుకో

నేను నిన్న కూడా చెప్పాను వైసీపీ ఫ్యాన్ అరిగిపోయింది. తిరగని ఫ్యాన్ మనకు కావాలా? ఫ్యాన్ ను ముక్కలు ముక్కలు చేసి డస్ట్ బిన్ లో పడేయాలి. జగన్ రెడ్డీ ఇక నుంచి నీ సింబల్ గా గొడ్డలి పెట్టుకో. ఇది పులివెందుల కాదు నరసాపూర్, నరసాపూర్ ఎక్స్ ప్రెస్ స్పీడు పెంచాలి. టీడీపీతో పవన్ కల్యాణ్, బీజేపీ జట్టు కట్టాక కూటమి స్పీడ్ కు తిరుగులేదు. జగన్ ఇప్పుడు సిద్ధం అంటూ తిరుగుతున్నాడు

జగన్ ను ఓడించడానికి నరసాపురంలో మేం కూడా సిద్ధం. మా మూడు జెండాలు వేరు అయినా అజెండా ఒక్కటే ఈ రాష్ట్రాన్ని బాగు చేయడం, మీ జీవితాల్లో వెలుగు తీసుకురావడం ఇదే మా అజెండా. మళ్లీ మీ పిల్లలకు భవిష్యత్ ఉండాలంటే ఎన్డీయే తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు.

## నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి... మహా ముదురు

నరసాపురం ఎమ్మెల్యే ఉన్నాడు ముదునూరి మహా ముదురు మామూలు ముదురు కాదు సర్వం దోచేసిన మహా ముదురు. ఏటి గట్టు పనుల నాసిరకంగా చేయడంతో అన్నీ కొట్టుకునిపోయాయి. మెడికల్ కాలేజి వస్తుందని అందరినీ నమ్మించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడు. మెడికల్ కాలేజి వచ్చిందా అని అడుగుతున్నా? ఇసుక అక్రమ రవాణాతో రూ.30 కోట్లు సంపాదించాడీ మహా ముదురు! లే అవుట్ వేయాలంటే ఎమ్మెల్యేకి కప్పం కట్టాల్సిందే. జగన్ రెడ్డీ నువ్వు నేర్పించిన ఆనవాయతీ ఇది! అందుకే ఈసారి కూటమి అభ్యర్థిగా జనసేన నేత బొమ్మిడి నాయకర్ ను గెలిపించండి" అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

## అంతగా కనెక్ట్ కాలేకపోయిన

# ఫ్యామిలీస్టార్



విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శు క్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కందాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్య తరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళ్ళు పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. దర్శకుడు పరశురామ్ మంచి రచయిత. అతని ముందు సినిమాలు చూస్తే అవన్నీ అర్థం అవుతాయి. అతను, విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో ఇంతకు ముందు వచ్చిన 'గీత గోవిందం' చాలా పెద్ద హిట్ అయిన సినిమా. ఇప్పుడు మళ్ళీ ఈ ఇద్దరూ ఒకటై ఈ 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాతో రావటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. స్వతహాగా సమాజం, కుటుంబ విలువలు ఇలాంటి వాటి గురించి పరశురామ్ ఇంతకు ముందు సినిమాలలో బాగా చెప్పగలిగాడు, ఈ 'ది ఫ్యామిలీ స్టార్' కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ముందుగా చెప్పడంతో కొంచెం ఆసక్తి పెరిగింది. మధ్య తరగతి కుటుంబంలోకి ఒక ధనవంతురాలు/ ధనవంతుడు సాధారణ మనిషిలా వచ్చి ఆ కుటుంబలో

ఒక సభ్యుడిగా మారిపోయి, ఆ కుటుంబాన్ని వాళ్ళకి తెలియకుండా ఆదుకుంటూ ఉండటం, ఆ తరువాత ఒక చిన్న సంఘటనతో వాళ్ళిద్దరిమధ్య తేడాలు రావటం మళ్ళీ కలుసుకోవటం. ఇలాంటి సినిమాలు చాలానే వచ్చాయి, ఇక్కడ పరశురామ్ కూడా అలాంటి ఒక పాత కథనే ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునికంగా చెప్పాలని అనుకున్నాడు. ఇందు అనే అమ్మాయి ఆ ఇంట్లోకి రావటం, ఆమెతో గోవర్ధన్ ప్రేమలో పడటం, ఆమె ఈ కుటుంబం గురించి రీసెర్చ్ చేసి థీసిస్ రాయటం, వాళ్ళిద్దరి మధ్యలో మళ్ళీ చిన్న తేడాలు రావటం వరకు బాగానే వుంది. అయితే ఇక్కడే పరశురామ్ కొంచెం కథ మీద దృష్టి పెట్టలేదు అనిపిస్తోంది. ఎందుకంటే రెండో సగం మొదట్లో వచ్చే ఈ అమెరికా సన్నివేశాలన్నీ ప్రేక్షకుడికి చాలా బోర్ ఫీలవటమే కాకుండా, అవన్నీ వేరే కథలా అనిపిస్తుంది. రెండో సగం అంతా దానిపైనే ఉండటం అదీ సాగదీసినట్టుగా అనిపిస్తుంది. సినిమాకి ఆయువుపట్టు అయిన పతాక సన్నివేశం కూడా దర్శకుడు అంత బాగా తీయలేదు అన్నట్టుగా అనిపిస్తుంది. ఇక నటీనటుల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ మధ్యతరగతి కుటుంబంలో బాధ్యతలు మోసే అబ్బాయిగా చాలా బాగా చేసాడు. 'గీత గోవిందం' సినిమా తరువాత అటువంటి పాత్రలాగే ఇది కూడా కొంచెం వుంది అనిపిస్తుంది. విజయ్ మంచి ప్రతిభ గల నటుడు తనకిచ్చిన పాత్రల్లో ఇమిడిపోతాడు, ఇందులో కూడా అలానే గోవర్ధన్ పాత్రలో ఇమిడిపోయాడు. కానీ కథ బలంగా లేనప్పుడు అతనుమాత్రం ఏమి చేస్తాడు. ఇక మృణాల్ ఠాకూర్ పాత్ర అంత బలంగా లేదు, అదీ కాకుండా విజయ్, మృణాల్ మధ్య ఆ కెమిస్ట్రీ అంతగా వర్కవుట్ కాలేదు అనిపిస్తుంది. రెండో సగంలో వెన్నెల కిశోర్ వస్తాడు, అతని కామెడీ చూసి చూసి మరీ బోర్ అయిపోయింది. ఏ సినిమాలో చూసిన అదే వినోదం, అవే సన్నివేశాలు అతనివి అనిపిస్తుంది. 'ది ఫామిలీ స్టార్' అనే సినిమా మధ్య తరగతి కుటుంబానికి సంబందించిన కథ అని చెప్పినా, ఆ కుటుంబంలో జరిగే సంఘర్షణలని బలంగా దర్శకుడు పరశురామ్ చూపించలేకపోయాడు.

## అశోక్ గల్లా మూవీ.. దేవకీ నందన వాసుదేవ

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతంసినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రానికి గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీకి దేవకీ నందన వాసుదేవ టైటిల్ ఫిక్స్ చేశారు. కాగా ఈ సినిమా టైటిల్‌ను ÷నైల్ చేస్తూ.. మేకర్స్ లాంఛ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. నీ బిడ్డకు మరణగండం.. లేదా అతని చేతిలో మరొకరికి మరణం అంటూ సాగే డైలాగ్స్‌తో షురూ అయిన టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.అశోక్‌గల్లాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. సాంగ్ ప్రోమోను ప్రకటించారు. ఈ విషయాన్ని షేర్ చేస్తూ రిలీజ్ చేసిన అశోక్ గల్లా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి జాంబిరెడ్డి ఫేం ప్రశాంత్ వర్మ కథనందిస్తుండటం విశేషం. మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన ఫస్ట్ యాక్షన్ వీడియోలో.. బురదలో జరిగే ÷ట్ సన్నివేశంతో కట్ చేసిన ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ ఇప్పటికే నెట్టింట్లో వైరల్ అవుతోంది. యూనిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీలో అశోక్ గల్లా మాస్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది.ప్రొడక్షన్ నంబర్ వన్‌గా వస్తోన్న ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్‌ఆర్‌ఐ) తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది.

## రష్మిక మందన్నా

# బర్త్‌డే



## పుష్ప-2 నుంచి లుక్ విడుదల

యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్‌లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది.

అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్‌లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2 ది రూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా ఆర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి.



## పాత సినిమాలకు

# కొత్త అతుకులు


## ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# రామాయణ దృశ్యకావ్యం

## - ఆస్కార్ విజేతల సంగీతం

ఎన్ని సార్లు చూసిన మళ్లీ మళ్లీ చూడాలనిపించే అద్భుతమైన దృశ్య కావ్యం రామాయణం. ఈ ఇతిహాస కథతో ఇప్పటికే పదుల సంఖ్యలో సినిమాలు, సీరియల్స్ వచ్చిన విషయం తెలిసిందే. గతేడాది ప్రభాస్ కూడా ఆదిపురుష్ అంటూ మోషన్ క్యాప్చర్‌తో సినిమా తీసి ప్రేక్షకులను అలరించాడు. అయితే రామాయణం కాన్సెప్ట్‌తో మరో మూవీ రాబోతుంది. దంగల్ దర్శకుడు నితీష్ తీవారి మరోసారి ఈ ఇతిహాస కథను తెరపైకి తీసుకురావడానికి రెడీ అయ్యాడు. యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం కానుండగా.. త్వరలో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీకి సంగీతం అందించడం కోసం ఇద్దరు ఆస్కార్ విన్నర్లు రాబోతున్నారట. ఇందులో ఒకరు ఇండియన్ ఆస్కార్ విన్నర్ ఏ ఆర్ రెహమాన్ కాగా.. ఇంకొకరు హాలీవుడ్ ఆస్కార్ విన్నర్ హన్స్ జిమ్మెర్. వీరిద్దరూ కలిసి రామయణం సినిమాకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై నితీష్ తీవారి ఏ ఆర్ రెహమాన్, హన్స్ జిమ్మెర్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ది లయన్ కింగ్, డార్క్ నైట్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు హన్స్ జిమ్మెర్. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.




# మూడు స్థానాలపై వీడని పీఠముడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల సందడి నెలకొంది. ఏప్రిల్ 19న తొలిదశ పోలింగ్ జరగనుంది. దీనికి సంబంధించి ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది దీంతో అన్ని పార్టీలూ సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి రేపు మాపో ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో పార్లమెంట్ సీట్ల పంచాయితీ కొనసాగుతూనే ఉంది ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణలో ఇలాంటి పరిస్థితి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంటు స్థానాలున్నాయి. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలు గెలుచుకుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 17 స్థానాలకు 14 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన స్థానాలపై ఇంకా చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం సీట్లకు అభ్యర్థుల ఎంపిక ఇంకా ఒక కొలిక్కి రావడం లేదు. ఖమ్మం టికెట్ తన భార్యకు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మంత్రి శ్రీనివాసరెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోసం పోరాడుతున్నారు. వీరిద్దరు కాకుండా రామసహాయం రఘురాం రెడ్డికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. భట్టి, పొంగులేటి టికెట్ విషయంలో పట్టింపులకు పోతున్నారు. ఇద్దరూ బలమైన నాయకులు కావడంతో కాంగ్రెస్ పార్టీ పరిష్కార మార్గంగా రామ సహాయం రఘురాం రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రఘురాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వియ్యంకుడవుతారు. పొంగులేటి కుమార్తెను రఘురాంరెడ్డి చిన్న కుమారుడికి ఇచ్చి వివాహం చేశారు. రఘురాం రెడ్డి పెద్ద కుమారుడు హీరో వెంకటేష్ కుమార్తెను వివాహం చేసుకున్నారు. మరోవైపు భట్టి విక్రమార్క తన సతీమణి మల్లు నందినికి టికెట్ కోరుతున్నారు. ఇక కరీంనగర్ స్థానంపై కూడా పీఠముడి వీడడం లేదు. ఈ పార్లమెంటు స్థానం బరిలో అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రావు, తీన్మార్ మల్లన్న బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో ప్రవీణ్ రెడ్డి హుస్నాబాద్ స్థానాన్ని వదులుకున్న నేపథ్యంలో ఆయనకు టికెట్ ఇవ్వాలని అనుచరులు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఖమ్మంలో ఓసీ సామాజిక నేపథ్యం ఉన్నవారికి టికెట్ ఇస్తే కరీంనగర్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. కరీంనగర్లో భారతీయ జనతా పార్టీ నుంచి బండి సంజయ్, భారత రాష్ట్ర సమితి నుంచి వినోద్ కుమార్ పోటీలో ఉన్నారు. బండి సంజయ్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ సానుభూతి ఎన్నికల్లో కలిసి వస్తుందని బిజెపి భావిస్తోంది. మరోవైపు బండిని తట్టుకొని నిలబడగలిగే అభ్యర్థిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్, సహా పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల సపోర్టు ఉన్న వెలిచాల రాజేందర్ రావుకు దాదాపుగా టికెట్ ఇచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం చెబుతోంది ఇక హైదరాబాద్ పార్లమెంటు స్థానానికి సంబంధించి ఫిరోజ్ ఖాన్ లేదా మరో బలమైన ముస్లిం నేతకు టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతున్నది.

# తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూత





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తొలితరం తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. దూరదర్శనలో వార్తలు చదివిన తొలి యాంకర్ ఆయనే. ఆయన స్ఫూర్తితోనే చాలా మంది న్యూస్ ప్రజెంటర్స్‌గా రాణిస్తున్నారు. 1978లో ఉద్యోగంలో జాయిన్ ఆయన 1983 నుంచి వార్తలు చదువుతున్నారు. 2011లో పదవీ విరమణ చేశారు. 1983 బాలల దినోత్సవం సందర్భంగా శాంతిస్వరూప్ తొలి వార్తల బులెటిన్ చదివారు. దూరదర్శన్ ఛానల్‌లో సాయంత్రం 7 గంటలకు ఈ వార్తలు ప్రసారం అయ్యాయి. అందులో మొదటి వార్తగా బాలల దినోత్సవం సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు ప్రారంభించారు అని చదివారు. ఇలా 15 నిమిషాల పాటు తెలుగులో తొలి వార్తల బులెటిన్ ప్రజలకు పరిచయం చేశారాయన. అప్పటి నుంచి మొదలైన ఆయన ప్రస్తానం 2011 వరకు నిర్విఘ్నంగా కొనసాగింది. తెలుగు వార్తా చరిత్ర చెబితే శాంతి స్వరూప్‌కి ఒక చాప్టర్ ఉంటుంది.


# ఎట్టకేలకు టీడీపీలో చేరిన రఘురామ

## – త్వరలో టికెట్ ఖరారు



**పాలకొల్లు (ప్రశ్న న్యూస్)** ఏపీలో గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఎంపీగా గెలిచిన రఘురామ కృష్ణంరాజు ఆరు నెలల్లోనే సీఎం జగన్ తో విభేదించి పార్టీకి దూరమయ్యారు. అంతటితో ఆగకుండా జగన్ ను నేరుగా టార్గెట్ చేసి నాలుగేళ్లపాటు నరసాపురం నియోజకవర్గంతో పాటు ఏపీకి దూరమయ్యారు. ఇప్పుడు ఎన్నికల వేళ బీజేపీ టికెట్ ఆశించినా దక్కకపోవడంతో ఓ దశలో రాజకీయాలకు గుడ్ బై చెప్పేయాలని భావించిన రఘురామకు చివరి నిమిషంలో ఆయన వైసీపీపై చేసిన పోరాటమే కలిసొచ్చింది. దీంతో శుక్రవారం ఆయన టీడీపీలో చేరారు. పాలకొల్లులో చంద్రబాబు ప్రజాగళం యాత్రలో రఘురామరాజు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు బహిరంగ సభలోనే నేరుగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రఘురామ నాలుగేళ్లుగా చేసిన పోరాటం, ఆయన్ను జగన్ టార్గెట్ చేసిన తీరును చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. అనంతరం టీడీపీలో చేరడం సంతోషంగా ఉందని రఘురామ తెలిపారు. జూన్ 4న గెలిచేది ఎన్డీయే కూటమేనని రఘురామ జోస్యం చెప్పారు. బీజేపీలో నరసాపురం ఎంపీ టికెట్ ఆశించినా రఘురామకు దక్కలేదు. ఈ నేపథ్యంలో టీడీపీలో చేరిన ఆయనకు నరసాపురం సీటు ఇచ్చి కావాలంటే ఏలూరు ఎంపీ స్థానం తీసుకోమని బీజేపని చంద్రబాబు కోరుతున్నారు. ఇందుకు బీజేపీ అంగీకరిస్తే సరి లేకపోతే ఆయన కోసం తమ సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానం ఉండిని కేటాయించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను కేంద్రానికి వెళ్లాలని కోరుకుంటున్నానని, కానీ ప్రజలు మాత్రం తనను రాష్ట్రంలోనే ఉండి అసెంబ్లీ స్పీకర్ పదవిలో చూడాలని కోరుకుంటున్నారని తాజాగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. టీడీపీలో చేరిన అనంతరం రఘురామ ప్రసంగించారు. "టీడీపీ అభిమానులకు, జనసేన అభిమానులకు, బీజేపీ అభిమానులకు కృతజ్ఞతలు. గతంలో నా ప్రాణాలకు ముప్పు వాటిల్లినప్పుడు కాపాడింది చంద్రబాబే. ఆ రోజు రాత్రి ఆయన నిద్రపోకుండా, న్యాయవాదులతో మాట్లాడడమే కాకుండా, నా కుటుంబ సభ్యులందరికీ ధైర్యం చెప్పారు. తొందరపడొద్దమ్మా ఏమీ కాదు, నేను ఉన్నాను అని నా భార్యకు, నా కుమార్తెకు, నా కొడుకుకు ధైర్యం చెప్పారు. ఉన్నాను, విన్నాను అని కొందరు సొల్లు కబుర్లు చెబుతారు చంద్రబాబు అలాంటి వ్యక్తి కాదు. నిజంగా ఆయన నాకు ఉన్నారు, నిజంగా ఆయన నా ఆక్రోశం విన్నారు. నా బాధ విన్నారు కాబట్టే ఆయన ఇవాళ చెప్పినట్టు నేను మీ ముందు బతికున్నా. అందుకే చంద్రబాబుకు నేనెంతో రుణపడి ఉన్నాను. కొన్ని కారణాల వల్ల నేను నాలుగేళ్లుగా నియోజకవర్గానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇవాళ చంద్రబాబు చొరవతో మళ్లీ మీ ముందుకు వచ్చాను. ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాను. అతి త్వరలోనే జూన్ 4న చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్రమోదీ ప్రభంజనం సృష్టించబోతున్నారు. ఈ త్రిమూర్తుల కలయిక ఉంటుందని నేను సంవత్సరంగా చెబుతూనే ఉన్నాను. ఇందులో మోదీ బ్రహ్మ అయితే, విష్ణుమూర్తి చంద్రబాబు, పవన్ కల్యాణ్ పరమశివుడు. మనమందరం సైనికులం జై టీడీపీ, జై చంద్రబాబు, జై పవన్ కల్యాణ్, జై నరేంద్ర మోదీ" అంటూ రఘురామ భావోద్వేగపూరితంగా ప్రసంగించారు.

# అమెరికాలో భూకంపం




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికాలో భూకంపం సంభవించింది. న్యూజెర్సీలో రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో భూమి కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూ ప్రకంపనల ధాటికి న్యూజెర్సీ పక్కనే ఉన్న న్యూయార్క్ నగరాన్ని కూడా భూమి కంపించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. న్యూజెర్సీలోని వైట్‌హౌస్ స్టేషన్‌కు 7 కిలోమీటర్ల దూరంలో భూఉపరితలానికి 4.6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని అమెరికా జియోలాజికల్ సర్వే గుర్తించారు. ఈ ప్రాంతంలో చాలా తక్కువగా సంభవిస్తాయని యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొంది. అయితే ఈ భూకంపంలో ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది అనే విషయాలు అధికారులు వెల్లడించలేదు. న్యూజెర్సీలో సంభవించిన భూకంపం కారణంగా న్యూయార్క్‌లోని బ్రుక్లిన్‌లో ఉన్న బిల్డింగ్‌లు కంపించాయని స్థానిక మీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా గాజాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో భద్రతా మండలి సమావేశం కొనసాగుతుండగానే భూమి కంపించింది. దీంతో ఆ సమావేశాన్ని తాత్కాలికంగా నిలిపేశారు. అయితే ఆ సమయంలో మాట్లాడుతున్న 'సేవ్ ది చిల్డ్రన్' ప్రతినిధి జాంటీ సోరిప్టో.. ఇది భూకంపమా అని ప్రశ్నించారు. బాల్టిమోర్, ఫిలడెల్ఫియా సహా వివిధ ప్రాంతాల్లో భూమి కంపించినట్లు స్థానికులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇక ప్రస్తుతం సంభవించిన భూకంపానికి సంబంధించిన భూకంప కేంద్రం న్యూజెర్సీలోని వైట్‌హౌస్ స్టేషన్‌కు సమీపంలో ఉందని స్థానిక అధికారులు వెల్లడించారు. న్యూయార్క్ నగరంతోపాటు న్యూజెర్సీ, ఉత్తర పెన్సిల్వేనియా, పశ్చిమ కనెక్టికట్‌లతో భూమి కంపించిందని వార్తలు వెలువడ్డాయి.

# రోడ్డు వేశారు మట్టిదిబ్బను తొలగించడం మరిచారు

- అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా ఇంజనీరింగ్ అధికారులు
- ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా కాంట్రాక్టర్ పనులు
- అభివృద్ధి పనులపై కరువైన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- ప్రజా సమస్యలపై పట్టని డిప్యూటీ మేయర్
- మట్టి కుప్పని తొలగించడానికి నెలలు కావాలా.?





**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం అంతా ఇంత కాదు ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులను సత్వర పరిష్కరించాలన్న కనీస అవగాహన లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులపై అలసత్వం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందులో భాగంగా లాలాపేట బ్రిడ్జి పక్కన వేసిన సీసీ రోడ్డు పైన మట్టిని తొలగించారు కానీ దారిని ఏర్పాటు చేయకుండా మట్టిదిబ్బను తొలగించకుండా గత నాలుగు రోజుల నుండి కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యం వహించడంతో వాహనాదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే మట్టిని తొలగించాలన్న కనీస అవగాహన ఇంజనీరింగ్ అధికారులకు కాంట్రాక్టర్కు లేకపోవడం ప్రజలకు నరకంగా మారుతుంది. ఇదే కాకుండా సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఎక్కడ రోడ్డు పనులు చేసిన సమయానికి మించి కాలక్షేపం చేయడం నెలల తరబడి రోడ్డు వేయకుండా ఇబ్బందులకు గురి చేయడం రోడ్డు వేసిన తర్వాత నీటితో సరిగా క్యూరింగ్ చేయకపోవడం, మట్టిని తొలగించడంలో ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కార్పొరేటర్లకు ప్రజల సమస్యలపై కనీస అవగాహన లేకపోవడం సమస్యలు తీర్చాలని చిత్తశుద్ధి కలిగించ పోవడంతో సాక్షాత్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ పరిధిలోనే ఇంక నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు కాంట్రాక్టర్లు ఇక సాధారణ డివిజన్ల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో ఉన్నత అధికారులే అర్థం చేసుకోవాలి. కాంట్రాక్టర్లకు లక్షలలో చెల్లించి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నాయి వీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిన ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఇంజనీరింగ్ అధికారుల బాధ్యతారాహిత్యం పై ఉన్నత అధికారులు స్పందించి ప్రజల సమస్యలు వెంటనే తీర్చే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# పదేళ్లో చేసింది ట్రయల్ మాత్రమే

## – చేయాల్సింది ఇంకా చాలావుంది

## – చురు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**జయపుర (ప్రశ్న న్యూస్):** భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్యకూటమి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు 'ట్రయిలర్' మాత్రమేనని, చేయాల్సింది మాత్రం చాలానే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్ లోని చురులో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, గత పదేళ్లలో సాధించిన ప్రగతి కంటే చేయాల్సింది చాలా ఉందని, ఎన్నో కలలు ఉన్నాయని, దేశాన్ని తాము ముందుకు తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. ఫిబ్రవరి 26న నేను చురు వచ్చినప్పుడు బాలాకోట్‌లో 'ఎయిర్ స్ట్రైక్' జరిగింది. టెర్రరిస్టులకు మనం గుణపాఠం చెప్పాం. భరతమాతను ఎట్టి పరిస్థితుల్లోనూ తలదించుకోనీయమని ఆ సమయంలో నేను చెప్పడం జరిగింది. భారత్ సర్జికల్ దాడులు, వాయుదాడులు జరిపినప్పుడు కాంగ్రెస్, విపక్ష కూటమి నేతలు ఆధారాలు చూపించమని ప్రశ్నించారు. దేశాన్ని విభజించడం, సైన్యాన్ని అవమానించడమే కాంగ్రెస్ పార్టీ ఐడెంటిటీ అని మోదీ ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం అంశం విషయంలోనూ మౌనంగా ఉండాలని తమ పార్టీ యూనిట్లకు కాంగ్రెస్ అడ్వయిజరీ జారీ చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ అంశాన్ని మోదీ ప్రస్తావిస్తూ, ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు ముస్లిం సోదరీమణులకు ఎంతో సహాయ పడిందని చెప్పారు. ఎందరో ముస్లిం తల్లులు, సోదరీమణులను ప్రాణాలను కాపడమే కాకుండా ప్రతి ముస్లిం కుటుంబానికి మోదీ రక్షణగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడాన్ని పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, బీజేపీ ఏదైతే చెప్పిందో అది చేసి చూపిస్తుందని అన్నారు. ఇతర పార్టీల్లా కాకుండా బీజేపీ కేవలం మేనిఫెస్టో విడుదల చేయడం కాకుండా 'సంకల్ప్ పాత్ర'తో ముందుకు వస్తుందన్నారు. 2019 'సంకల్ప్ పాత్ర'లో ఏవైతే చెప్పామో వాటిలో దాదాపు అన్నింటినీ నెరవేర్చామని మోదీ చెప్పారు. చురు లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికరమైన పోటీ నడుస్తోంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఫీఖ్ మండేలియాపై గెలిచిన బీజేపీ నేత రకుల్ కాశ్వాన్ ఈసారి పార్టీ మారారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఈసారి ఆయన చురు నుంచి పోటీ చేస్తు?న్నారు. బీజేపీ తమ అభ్యర్థిగా దేవేంద్ర ఝుఝూరియాను పోటీలోకి దింపిది. ఏప్రిల్ 19న తొలి విడతలో భాగంగా చురులో పోలింగ్ జరుగనుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588